Government of Karnataka

# తెలుగు మంజరి

## ప్రథమభాష - తెలుగు

## Telugu First Language

# 8

## ఎనిమిదవ తరగతి

## Eighth Standard

భాగం – 1

పరిష్కృత ప్రతి

(Revised)

©KTBS NOT TO BE REPUBLISHED

KARNATAKA TEXT BOOK SOCIETY (R.)
6th Cross, Malleshwaram
Bangalore - 560 003.

# Preface

The Textbook Society, Karnataka has been engaged in producing new textbooks according to the new syllabi which in turn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages: seven of them serve as the media of instruction. From standard 1 to 4 there is the EVS, mathematics and $5^{th}$ to $10^{th}$ there are three core subjects namely mathematics, science and social science.

**NCF - 2005 has a number of special features and they are:**

- connecting knowledge to life activities
- learning to shift from rote methods
- enriching the curriculum beyond textbooks
- learning experiences for the construction of knowledge
- making examinations flexible and integrating them with classroom experiences
- caring concerns within the democratic policy of the country
- making education relevant to the present and future needs
- softening the subject boundaries-integrated knowledge and the joy of learning
- the child is the constructor of knowledge

The new books are produced based on three fundamental approaches namely.

Constructivist approach, Spiral approach and Integrated approach.

The learner is encouraged to think, engage in activities, master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand, they help the learner in the all round development of his/her personality; thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

NOT TO BE REPUBLISHED
@KTBS

The most important objectives of teacing language are listening, speaking, reading, writing and reference work. These skills have been given a lot of importance in all the language textbooks. Along with the inculcation of these skills, fundamental grammar, opportunities for learners to appreciate beauty and imbibe universal life values have been integrated in language textbooks. When learners master these competencies, they would stop studying textbooks for the sake of passing examinations. In order to help learners master these competencies, a number of paired and group activities, assignments and project work have been included in the textbooks. It is expected that these activities would help learner master communicative skills. Ultimately, it is expected that students master the art of learning to learn and make use of these competencies in real life.

The Textbook Society expresses grateful thanks to the chairpersons, writers, scrutinisers, artists, staff of DIETs and CTEs and the members of the Editorial Board and printers for helping the Textbook Society in producing these textbooks. A few works of some writers and poets have been included in these textbooks. The Textbook Society is extremely grateful to them for giving their consent for the inclusion of these pieces in the textbooks.

@KTBS
NOT TO BE REPUBLISHED

***Nagendra Kumar***
Managing Director
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

***Prof. G S Mudambadithaya***
Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

# ముందుమాట

జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం 2005 లోని సూచనలకు అనుగుణంగా కర్నాటక రాష్ట్రప్రభుత్వం కర్నాటక రాష్ట్రపాఠ్యప్రణాళికను పరిష్కరించింది. దీనిని అవగాహన చేసుకొని తదనుగుణంగా పాఠ్యంశాలను ఎంపిక చేసుకొని 8వ తరగతి ప్రథమభాష తెలుగు పాఠ్యపుస్తకాన్ని తయారు చేయడం జరిగింది.

ప్రతిపాఠంలోనూ రాసినవారి పరిచయం, ఉద్దేశం అవసరమైన పూర్వాపర వివరణ, క్రొత్తపదాలకు అర్థాలు, అవసరమైన భాషాభ్యాసాలను చేర్చడం ద్వారా నిర్దిష్ట పాఠ్యాంశాన్ని సమర్థవంతంగా గ్రహించడానికి అనుకూలంగా కూర్చబడింది. పరిసరం మరియు నైతిక విలువల అవగాహనకై విశేష ప్రాధాన్యం ఇవ్వబడింది. అభ్యసనం ఆహ్లాదకరంగా ఉండే విధంగా రూపొందించబడి ఆధునికతతోపాటు మూలసాహిత్యంలోని సొగసును నిలుపుకొంటూ శ్రేణీకృత అభ్యసనానికి అనువుగా తయారుచేయబడింది. సమాజంలో శాంతికి భంగం కలగకుండా ఉండేవిధంగా ఈ పాఠ్య వస్తురచనలో విశేషమైన జాగరూకత వహింపబడింది. జాతీయ విలువల్ని, జాతీయ భావ సమైక్యతకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశాలుగా తీసుకోవడం జరిగింది. సరళశైలినుండి సంక్లిష్ట శైలికి పాఠాలను కూర్చడమైంది. వ్యాకరణాంశాలను, ఛందస్సును, అకారాది పదపట్టికను పాఠ్యపుస్తకం చివర్లో పొందుపరచడం జరిగింది.

ఈ పాఠ్యపుస్తకం విద్యార్థుల్లో భాషా సాహిత్యాలమీద అవగాహనను, ఆసక్తిని కల్గిస్తుందని నా విశ్వాసం. ఈ మా కృషిని అధ్యాపకులు సహృదయతతో స్వీకరించాల్సిందిగా కోరుతూ, విలువైన సలహాలను ఆహ్వానిస్తున్నాను.

ఈ పాఠ్యపుస్తకాన్ని రచించడంలో సహకారాన్ని అందించిన రచనా సమితి సభ్యులందరికి హృత్పూర్వక కృతజ్ఞతలు. ఈ పాఠ్యపుస్తక రచనాసమితి వారికి తమ సహాయ సహకారాలను అందించిన కర్ణాటక పాఠ్యపుస్తక సమితి సంయోజకులకు, వ్యవస్థాపక నిర్దేశకులకు, ఉప నిర్దేశకులకు, సహాయక నిర్దేశకులకు కృతజ్ఞతాంజలులు.

ఆచార్య జి.ఎస్. మోహన్
అధ్యక్షులు
పాఠ్యపుస్తక రచనా సమితి

NOT TO BE REPUBLISHED @KTBS

# Text Book Committee

**Chairman**

Dr. G.S. Mohan, Professor & Chairman (Retired),
Dept. of Telugu, Bengaluru University, Bengaluru. 560 056.

**Members**

1. Dr. P.R. Harinath, Senior Lecturer in Telugu
   Regional Institute of Education, Manasa Gangothri, Mysuru- 570006.
2. Smt. G. Sasikala,
   Retd. Lecturer in Telugu, K.G.F. First Grade College, Robertsonpet, K.G.F.- 563122
3. Dr. P. Hemachandrababu, Lecturer in Telugu,
   B.B.M.P. Boys Junior College, Dispensary Road, Bengaluru- 560001
4. Sri D. Bhuvanananda , Asst. Master ,
   Govt. Telugu High School, Viveknagar, Bengaluru - 560 047
5. C. Nagesam Retd. Telugu Pandit R.B.A.N.M.S Shivaji Nagar Bengaluru -42

**Scrutiniser**

Dr. Diwakarla Rajeswari, Retd. Lecturer in Telugu
Govt. Arts College, Bengaluru 560001

**Artist**

Sri Srinivasa Murthy T, Drawing Teacher, Govt. High School, Bagepalli

**Chief Co-ordinator**

Prof. G.S.Mudambadithaya, Curriculum Revision and Text book preparation,
Text Book Society, Bengaluru.

**Chief Advisors**

**Sri Nagendra Kumar,** Managing Director, Karnataka Text Book Society (R.)
Bengaluru -85.

**Smt. C. Nagamani,** Deputy Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85.

**Programme Co-ordinator**

**Smt. Chandrakala,** A.D.P.I, Karnataka Text Book Society(R.), Bengaluru -85.

@KTBS
NOT TO BE REPUBLISHED

## ಪರಿಷ್ಕರಣೆ ಕುರಿತು

ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಬಗ್ಗೆ ಪ್ರಕಟಗೊಂಡ ಸಾರ್ವಜನಿಕ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಗಮನಿಸಿ ಮಾನ್ಯ ಮುಖ್ಯಮಂತ್ರಿಯವರೂ ಅರ್ಥಸಚಿವರೂ ಆಗಿರುವ ಶ್ರೀ ಸಿದ್ದರಾಮಯ್ಯನವರು ತಮ್ಮ 2014–15 ರ ಬಜೆಟ್‌ನಲ್ಲಿ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ರಚಿಸುವ ಘೋಷಣೆ ಮಾಡಿದರು. ತಜ್ಞರು ಅನುಸರಿಸಬೇಕಾದ ಮೂಲ ಆಶಯವನ್ನು ಹೀಗೆ ಹೇಳಿದರು: "ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯ, ನೈತಿಕಮೌಲ್ಯಗಳು, ವ್ಯಕ್ತಿತ್ವವಿಕಸನ, ವೈಜ್ಞಾನಿಕ ಮತ್ತು ವೈಚಾರಿಕ ಮನೋಭಾವ, ಜಾತ್ಯತೀತತೆ ಮತ್ತು ರಾಷ್ಟ್ರೀಯ ಬದ್ಧತೆಗಳಿಗೆ ಅನುವಾಗುವಂತೆ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ಪುನರ್ ರಚಿಸಲಾಗುವುದು" – ಇದು ಬಜೆಟ್ ಭಾಷಣದಲ್ಲಿ ಸಾದರಪಡಿಸಿದ ಆಶಯ.

ಆನಂತರ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯು ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣೆಗಾಗಿ 27 ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ದಿನಾಂಕ: 24.11.2014 ರಂದು ಆದೇಶಹೊರಡಿಸಿತು. ಈ ಸಮಿತಿಗಳು ವಿಷಯವಾರು ಮತ್ತು ತರಗತಿವಾರು ಮಾನದಂಡಕ್ಕನುಗುಣವಾಗಿ ರಚಿತವಾದವು. ವಿವಿಧ ಪಠ್ಯವಿಷಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರು, ಅಧ್ಯಾಪಕರು ಈ ಸಮಿತಿಗಳಲ್ಲಿದ್ದಾರೆ. ಈಗಾಗಲೇ ಲಿಖಿತವಾಗಿ ಬಂದಿರುವ ಅನೇಕ ಆಕ್ಷೇಪಗಳು ಮತ್ತು ವಿಶ್ಲೇಷಣೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಿ, ತಪ್ಪು ಒಪ್ಪುಗಳ ಬಗ್ಗೆ ನಿರ್ಣಯಿಸಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ ಹೊಣೆಹೊತ್ತ ಈ ಸಮಿತಿಗಳಿಗೆ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪಠ್ಯವಸ್ತುವನ್ನು ಪರಿಷ್ಕರಿಸಿ ನಂತರ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು 24.11.2014ರ ಆದೇಶದಲ್ಲೇ ನೀಡಲಾಗಿತ್ತು. ಆನಂತರ 19.09.2015 ರಂದು ಹೊಸ ಆದೇಶ ಹೊರಡಿಸಿ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪುನರ್ ರಚಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು ನೀಡಲಾಯಿತು. ಹೀಗೆ ಸಮಗ್ರ ಪರಿಷ್ಕರಣೆಗೊಂಡ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು 2016–17 ರ ಬದಲು 2017–18ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುವುದೆಂದು ಇದೇ ಆದೇಶದಲ್ಲಿ ತಿಳಿಸಲಾಯಿತು.

ಅನೇಕ ವ್ಯಕ್ತಿಗಳೂ ಸಂಘಟನೆಗಳೂ ಸ್ವಯಂಪ್ರೇರಿತರಾಗಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಮಾಹಿತಿದೋಷ, ಆಶಯದೋಷಗಳನ್ನು ಪಟ್ಟಿಮಾಡಿ ಶಿಕ್ಷಣ ಸಚಿವರಿಗೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘಕ್ಕೆ ಕಳುಹಿಸಿದ್ದರು. ಅವುಗಳ ಪರಿಶೀಲನೆಮಾಡಿದ್ದಲ್ಲದೆ, ಸಮಿತಿಗಳಾಚೆಗೆ ಅನೇಕ

NOT TO BE REPUBLISHED © KTBS

ಸಂವಾದಗಳನ್ನು ಏರ್ಪಡಿಸಿ ವಿಚಾರ ವಿನಿಮಯ ಮಾಡಿಕೊಂಡಿದ್ದೇವೆ. ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಾಲಾ ಅಧ್ಯಾಪಕರ ಸಂಘಗಳ ಜೊತೆ ಚರ್ಚಿಸಿದ್ದಲ್ಲದೆ ಪ್ರಶ್ನಾವಳಿ ಸಿದ್ಧಪಡಿಸಿ ಅಧ್ಯಾಪಕರಿಗೆ ಕಳಿಸಿ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಅಧ್ಯಾಪಕರು, ವಿಷಯಪರಿವೀಕ್ಷಕರು ಮತ್ತು ಡಯಟ್ ಪ್ರಾಂಶುಪಾಲರ ಪ್ರತ್ಯೇಕ ಸಭೆಗಳನ್ನು ನಡೆಸಿ ವಿಶ್ಲೇಷಣಾತ್ಮಕ ಅಭಿಮತಗಳನ್ನು ಪಡೆಯಲಾಗಿದೆ. ವಿಜ್ಞಾನ, ಸಮಾಜವಿಜ್ಞಾನ, ಗಣಿತ, ಭಾಷೆ ಸಾಹಿತ್ಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರಿಗೆ ಮೊದಲೇ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕಳುಹಿಸಿ ಆನಂತರ ಸಭೆ ನಡೆಸಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಮಹಿಳಾ ಸಂಘಟನೆ ಹಾಗೂ ವಿಜ್ಞಾನ ಸಂಬಂಧಿ ಸಂಸ್ಥೆಗಳನ್ನು ಆಹ್ವಾನಿಸಿ ಚಿಂತನೆ ನಡೆಸಲಾಗಿದೆ. ಹೀಗೆ ಎಲ್ಲಾ ಮೂಲಗಳಿಂದ ಪಡೆದ ಅರಿವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಅಗತ್ಯವಿದ್ದಕಡೆ ಪರಿಷ್ಕರಿಸಲಾಗಿದೆ.

ಬಹುಮುಖ್ಯವಾದ ಇನ್ನೊಂದು ಸಂಗತಿಯನ್ನು ಇಲ್ಲಿ ಹೇಳಬೇಕು. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ (N.C.E.R.T) ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ತೌಲನಿಕವಾಗಿ ಅಧ್ಯಯನ ಮಾಡಿ ಸಲಹೆಗಳನ್ನು ನೀಡಲು ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು ಸಮಾಜವಿಜ್ಞಾನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ತಜ್ಞರ ಮೂರು ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಲಾಯಿತು. ಈ ಸಮಿತಿಗಳು ನೀಡಿದ ತೌಲನಿಕ ವಿಶ್ಲೇಷಣೆ ಮತ್ತು ಸಲಹೆಗಳನ್ನು ಆಧರಿಸಿ ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟವನ್ನು ಹೆಚ್ಚಿಸಲಾಗಿದೆ. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ನಮ್ಮ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟ ಕಡಿಮೆಯಾಗದಂತೆ ಕಾಯ್ದುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಜೊತೆಗೆ ಆಂಧ್ರ, ತಮಿಳುನಾಡು, ಮಹಾರಾಷ್ಟ್ರಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗಿದೆ.

ಇನ್ನೊಂದು ಸ್ಪಷ್ಟನೆಯನ್ನು ನೀಡಲು ಬಯಸುತ್ತೇನೆ. ನಮ್ಮ ಸಮಿತಿಗಳು ಮಾಡಿರುವುದು ಪರಿಷ್ಕರಣೆಯೇ ಹೊರತು ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸಮಗ್ರ ರಚನೆಯಲ್ಲ. ಆದ್ದರಿಂದ ಈಗಾಗಲೇ ರಚಿತವಾಗಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸ್ವರೂಪಕ್ಕೆ ಎಲ್ಲಿಯೂ ಧಕ್ಕೆಯುಂಟುಮಾಡಿಲ್ಲ. ಲಿಂಗತ್ವ ಸಮಾನತೆ, ಪ್ರಾದೇಶಿಕ ಪ್ರಾತಿನಿಧ್ಯ, ರಾಷ್ಟ್ರೀಯ ಸಮಗ್ರತೆ, ಸಮಾನತೆ, ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯಗಳ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಕೆಲವು ಪರಿಷ್ಕರಣೆಗಳು ನಡೆದಿವೆ. ಹೀಗೆ ಪರಿಷ್ಕರಿಸುವಾಗ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟು ಮತ್ತು ರಾಜ್ಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟುಗಳನ್ನು ಮೀರಿಲ್ಲವೆಂದು ತಿಳಿಸಬಯಸುತ್ತೇನೆ: ಜೊತೆಗೆ ನಮ್ಮ ಸಂವಿಧಾನದ ಆಶಯಗಳನ್ನು ಅನುಸರಿಸಲಾಗಿದೆ.

© KTBS NOT TO BE REPUBLISHED

ಸಮಿತಿಗಳು ಮಾಡಿದ ಪರಿಷ್ಕರಣೆಯನ್ನು ಮತ್ತೊಮ್ಮೆ ಪರಿಶೀಲಿಸಲು ವಿಷಯವಾರು ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ಅಭಿಪ್ರಾಯಪಡೆದು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಹೀಗೆ ಕ್ರಮಬದ್ಧವಾಗಿ ನಡೆದ ಕೆಲಸಕ್ಕೆ ತಮ್ಮನ್ನು ತಾವು ಸಂಪೂರ್ಣ ತೊಡಗಿಸಿಕೊಂಡ 27 ಸಮಿತಿಗಳ ಅಧ್ಯಕ್ಷರು ಮತ್ತು ಸದಸ್ಯರನ್ನು ಹಾಗೂ ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿಯ ಸಮಸ್ತರನ್ನು ಕೃತಜ್ಞತೆಯಿಂದ ನೆನೆಯುತ್ತೇವೆ. ಅಂತೆಯೇ ಸಮಿತಿಗಳ ಕೆಲಸ ಸುಗಮವಾಗಿ ನಡೆಯುವಂತೆ ವ್ಯವಸ್ಥೆಮಾಡಲು ಕಾರ್ಯಕ್ರಮ ಅಧಿಕಾರಿಗಳಾಗಿ ನಿಷ್ಠೆಯಿಂದ ದುಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಎಲ್ಲಾ ಅಧಿಕಾರಿಗಳನ್ನೂ ನೆನೆಯುತ್ತೇವೆ. ಸಹಕರಿಸಿದ ಸಿಬ್ಬಂದಿಗೂ ನಮ್ಮ ವಂದನೆಗಳು. ಅಭಿಪ್ರಾಯ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಸರ್ವ ಸಂಘಟನೆಗಳು ಮತ್ತು ತಜ್ಞರಿಗೆ ಧನ್ಯವಾದಗಳು.

**(ಎಂ. ಪಿ. ಮಾದೇಗೌಡ)**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ.)
ಬೆಂಗಳೂರು.

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ**
ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು
ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣಾ ಸಮಿತಿ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ.)
ಬೆಂಗಳೂರು.

@KTBS
NOT TO BE REPUBLISHED

# ಮುನ್ನುಡಿ

2005ನೇ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಆಧರಿಸಿ ರಚಿತವಾದ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯವಸ್ತುವಿನಂತೆ ರಚಿಸಲಾಗಿರುವ 7ನೇ ತರಗತಿ ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಗಣಿತ ಪಠ್ಯಪುಸ್ತಕವನ್ನು ರಾಜ್ಯದಲ್ಲಿ 2018–19 ನೇ ಸಾಲಿನಿಂದ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುತ್ತಿದೆ.

ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಪ್ರಕಟಿಸಿರುವ ಆಂಗ್ಲ ಮಾಧ್ಯಮದ ಗಣಿತ ಪುಸ್ತಕವನ್ನು ರಾಜ್ಯದಲ್ಲಿ ಕನ್ನಡ, ಮರಾಠಿ, ತೆಲುಗು ಮತ್ತು ತಮಿಳು ಮಾಧ್ಯಮಗಳಿಗೆ ಭಾಷಾಂತರಿಸಲಾಗಿದೆ. ಇಂಗ್ಲೀಷ್, ಹಿಂದಿ ಮತ್ತು ಉರ್ದು ಮಾಧ್ಯಮದ ಪುಸ್ತಕಗಳನ್ನು ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಯಿಂದ ನೇರವಾಗಿ ಪಡೆದು ಭಾಗ–1 ಮತ್ತು ಭಾಗ–2 ಎಂಬುದಾಗಿ ವಿಭಾಗಿಸಿ ಮುದ್ರಿಸಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗಿದೆ.

ಈ ಪುಸ್ತಕವು 2005 ರ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮದ ಎಲ್ಲಾ ವೈಶಿಷ್ಟ್ಯಗಳನ್ನು ಹೊಂದಿದೆ. 7ನೇ ತರಗತಿಯ ಗಣಿತ ಪುಸ್ತಕದಲ್ಲಿ ಅಂತರ್ಗತ ವಿಧಾನ (Integrated Approach), ರಚನಾತ್ಮಕ ವಿಧಾನ (Constructive Approach) ಹಾಗೂ ಸುರುಳಿಯಾಕಾರದ ವಿಧಾನ (Spiral Approach) ಗಳನ್ನು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಪಠ್ಯಪುಸ್ತಕದ ವಿಷಯ ಹಾಗೂ ಅಭ್ಯಾಸಗಳು ವಿದ್ಯಾರ್ಥಿಗಳನ್ನು ಚಿಂತನಾಶೀಲರನ್ನಾಗಿ ಮಾಡಿ, ಚಟುವಟಿಕೆಗಳ ಮೂಲಕ ಜ್ಞಾನ ಹಾಗೂ ಸಾಮರ್ಥ್ಯಗಳನ್ನು ಪಡೆಯುವಂತೆ ಮಾಡುವ ಪ್ರಯತ್ನ ಮಾಡಲಾಗಿದೆ. ಪಠ್ಯ ವಸ್ತುಗಳೊಂದಿಗೆ ಅತ್ಯಂತ ಅವಶ್ಯಕ ಜೀವನ ಮೌಲ್ಯಗಳನ್ನು ಅಂತರ್ಗತವಾಗಿ ಬಳಸಲಾಗಿದೆ. ಈ ಪುಸ್ತಕಗಳು ಪರೀಕ್ಷಾ ದೃಷ್ಟಿಯಿಂದ ರಚಿತವಾಗಿಲ್ಲ ಬದಲಾಗಿ ವಿದ್ಯಾರ್ಥಿಗಳ ಸರ್ವಾಂಗೀಣ ವ್ಯಕ್ತಿತ್ವ ವಿಕಸನಕ್ಕೆ ಪೂರಕವಾಗಿದೆ.

ನಿತ್ಯಜೀವನದಲ್ಲಿ ಗಣಿತವು ಎಲ್ಲಾ ಹಂತಗಳಲ್ಲೂ ಅತ್ಯಾವಶ್ಯಕವಾಗಿದೆ. ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ–2005 ರಂತೆ ಗಣಿತದ ಪರಿಕಲ್ಪನೆಗಳನ್ನು ಅರ್ಥಮಾಡಿಕೊಂಡು ಸಿದ್ಧಾಂತಗಳನ್ನು ನಿರೂಪಿಸಿ, ಪ್ರಮೇಯಗಳನ್ನು ಸಾಧಿಸಿ, ಲೆಕ್ಕಗಳನ್ನು ಬಿಡಿಸುವ ಜೊತೆಗೆ ಗಣಿತವನ್ನು ಜೀವನದ ಸಕಲ ಕ್ಷೇತ್ರಗಳಲ್ಲೂ ಬಳಸುವ ಸಾಮರ್ಥ್ಯವನ್ನು ಬೆಳೆಸಿಕೊಂಡು ಜೀವನದಲ್ಲಿ ಯಶಸ್ಸುಗಳಿಸುವಂತೆ ಮಾಡಲು ಸಹಕಾರಿ ಕಲಿಕೆಗೆ ಪೂರಕವಾಗಿದೆ.

ಪ್ರಾಚೀನ ಭಾರತದ ಶ್ರೇಷ್ಠ ಗಣಿತ ಶಾಸ್ತ್ರಜ್ಞರ ಕೊಡುಗೆಗಳನ್ನು ಸೂಕ್ತ ಸಂದರ್ಭಗಳಲ್ಲಿ ಕೊಡಲಾಗಿದೆ.

ಈ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳು ಶೈಕ್ಷಣಿಕವಾಗಿ ವೈಶಿಷ್ಟ್ಯಪೂರ್ಣವಾಗಿವೆ. ಇತರೆ ವಿಷಯಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಂತೆ

ಈ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳು ವಿದ್ಯಾರ್ಥಿಗಳಿಗೆ ಸಾಮರ್ಥ್ಯ ಹಾಗೂ ಕೌಶಲ್ಯಗಳನ್ನು ಬೆಳೆಸಿಕೊಳ್ಳಲು ಸಹಾಯ ಮಾಡುತ್ತವೆ.

ರಾಷ್ಟ್ರೀಯ ಮಟ್ಟದ ಶೈಕ್ಷಣಿಕ ಸುಧಾರಣೆಗಳನ್ನು ಗಮನದಲ್ಲಿರಿಸಿಕೊಂಡು ಕರ್ನಾಟಕ ರಾಜ್ಯದ ವಿದ್ಯಾರ್ಥಿಗಳೂ ಸಹ ರಾಷ್ಟ್ರೀಯ ಮಟ್ಟದ ಸ್ಪರ್ಧಾತ್ಮಕ ಪರೀಕ್ಷೆಗಳಲ್ಲಿ ಯಶಸ್ಸನ್ನು ಸಾಧಿಸಲು ಈ ಪುಸ್ತಕ ಸಹಕಾರಿಯಾಗಲಿ ಎಂಬುದೇ ಸಾರ್ವಜನಿಕ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯ ಪ್ರಮುಖ ಆಶಯವಾಗಿದೆ.

ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಪ್ರಕಟಿಸಿರುವ ಗಣಿತ ಪುಸ್ತಕಗಳನ್ನು ನಮ್ಮ ರಾಜ್ಯದಲ್ಲಿ ಪ್ರಥಮವಾಗಿ ಜಾರಿಗೆ ತರಲು ದಿಟ್ಟ ನಿರ್ಧಾರವನ್ನು ತೆಗೆದುಕೊಂಡು ಸಹಕರಿಸಿದ ಸರ್ಕಾರ ಮತ್ತು ಇಲಾಖೆಯ ಉನ್ನತ ಅಧಿಕಾರಿಗಳಿಗೆ ಆಭಾರಿಯಾಗಿದ್ದೇನೆ. ಈ ಪಠ್ಯಪುಸ್ತಕವನ್ನು ನಮ್ಮ ರಾಜ್ಯದಲ್ಲಿ ಜಾರಿಗೆ ತರಲು ಸಕಾಲದಲ್ಲಿ ಅನುಮತಿ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಯ ಪ್ರಕಾಶನ ವಿಭಾಗ ಹಾಗೂ ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಸಂಸ್ಥೆ ಎಲ್ಲ ಅಧಿಕಾರಿ, ಸಿಬ್ಬಂದಿಗಳಿಗೆ ಇಲಾಖೆ ತನ್ನ ಹೃತ್ಪೂರ್ವಕ ಕೃತಜ್ಞತೆಗಳನ್ನು ಅರ್ಪಿಸುತ್ತದೆ.

ರಾಜ್ಯದಲ್ಲಿ, ಈ ಪುಸ್ತಕವನ್ನು ಕನ್ನಡ, ಮರಾಠಿ, ತೆಲುಗು ಮತ್ತು ತಮಿಳು ಮಾಧ್ಯಮಗಳಿಗೆ ಭಾಷಾಂತರಿಸಿದ ಎಲ್ಲ ಸಂಪನ್ಮೂಲ ವ್ಯಕ್ತಿಗಳಿಗೆ, ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜನೆ ಮಾಡಿದ ಕಾರ್ಯಕ್ರಮಾಧಿಕಾರಿಗೆ, ಸುಂದರವಾಗಿ ಡಿಟಿಪಿ ಕಾರ್ಯವನ್ನು ನಿರ್ವಹಿಸಿರುವ ಡಿಟಿಪಿ ಆಪರೇಟರ್ ಗಳು ಹಾಗೂ ಸಂಸ್ಥೆಗೆ, ಪುಸ್ತಕವನ್ನು ಅಚ್ಚುಕಟ್ಟಾಗಿ ಮುದ್ರಿಸಿ ವಿತರಿಸಿರುವ ಮುದ್ರಕರುಗಳಿಗೆ ಈ ಸಂದರ್ಭದಲ್ಲಿ ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘವು ಹೃತ್ಪೂರ್ವಕ ಕೃತಜ್ಞತೆಗಳನ್ನು ಅರ್ಪಿಸುತ್ತದೆ.

**ಎನ್. ಮಂಜುಶ್ರೀ. ಭಾ.ಆ.ಸೇ.**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು.

©KTBS NOT TO BE REPUBLISHED

# ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿಗಳ ವಿವರ

**ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು**

ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ : ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

## ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ

**ಅಧ್ಯಕ್ಷರು**

ಶ್ರೀ ಎಸ್. ದೇವೇಂದ್ರ : ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸ. ಕಲಾ ಕಾಲೇಜು, ಅಂಬೇಡ್ಕರ್ ವೀಧಿ, ಬೆಂಗಳೂರು.

**ಸದಸ್ಯರು**

ಶ್ರೀ ಜೈಪಾಲ್ ನಾಯ್ಡು : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, PES ಕಾಲೇಜು, ಬೆಂಗಳೂರು .

ಶ್ರೀ ಡಿ. ಭುವನಾನಂದ : ಸ.ಶಿ, ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ವಿವೇಕನಗರ, ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀ ರಂಗಸ್ವಾಮಿ ನಾಯ್ಡು : ನಿವೃತ್ತ ಶಿಕ್ಷಕರು, ಗಂಗಮ್ಮನಗುಡಿ ಬಡಾವಣೆ, ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀ ವಿ. ಶ್ರೀನಿವಾಸಲು : ಸಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರ,

ಶ್ರೀ ಈಶ್ವರಪ್ಪ : ಸ.ಶಿ, ಎ.ಇ.ಎಸ್. ತೆಲುಗು ಪ್ರಾ.ಶಾ, ಕಮ್ಮಗೊಂಡನಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀಮತಿ. ಕೆ.ವಿ.ನಾಗಲಕ್ಷ್ಮಿ : ಸ.ಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ಶಿವಾಜಿನಗರ ಬೆಂಗಳೂರು

ಶ್ರೀ ಎ. ಶ್ರೀನಿವಾಸ : ನಿವೃತ್ತ ತೆಲುಗು ಶಿಕ್ಷಕರು, BEL ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಜಾಲಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

## ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿ

ಡಾ. ಆರ್.ವಿ.ಎಸ್ ಸುಂದರಂ : #498, ಚಿತ್ರಭಾನು ರಸ್ತೆ, ಕುವೆಂಪು ನಗರ, ಮೈಸೂರು.

ಶ್ರೀ ಜಿ.ಆರ್.ವೆಂಕಟೇಶ್ವರಲು : ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ರಾಘವ ಕಲ್ಯಾಣ ಕಾಲೋನಿ, ಬಳ್ಳಾರಿ.

ಶ್ರೀ ಸುಜ್ಞಾನ ಮೂರ್ತಿ : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಹಂಪಿ ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಹಂಪಿ, ಬಳ್ಳಾರಿ ಜಿಲ್ಲೆ.

**ಸಲಹೆ ಮತ್ತು ಮಾರ್ಗದರ್ಶನ:**

ಶ್ರೀ ಎಂ. ಪಿ. ಮಾದೇಗೌಡ : ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀಮತಿ ಎಂ. ಡಿ. ಉಷಾ : ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

**ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು:**

ಶ್ರೀ ಶಂಕರೇ ಗೌಡ. ಎಲ್ : ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

© KTBS NOT TO BE REPUBLISHED

L4W1T5

# విషయ సూచిక


| క్రమసంఖ్య | పద్యభాగం | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | కర్షకా ! | – కాళోజి | 1 |
| 2. | ఫిరదౌసి | – గుర్రం జాషువా | 7 |
| 3. | లోకాలోకనం | – డా. సి. నారాయణ రెడ్డి | 16 |
| 4. | కన్యక | – గురజాడ అప్పారావు | 22 |
| 5. | పుష్ప విలాపం | – జంధ్యాల పాపయ్య శాస్త్రి | 28 |

| క్రమసంఖ్య | గద్యభాగం | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | అసూయ | – డా. గంగిశెట్టి శివకుమార్ | 35 |
| 2. | కుటీర పరిశ్రమలు | – డా.ద్వా.నా. శాస్త్రి | 41 |
| 3. | బయలాట | | 45 |
| 4. | బళ్ళారి రాఘవ | – శ్రీ తుర్లపాటి కుటుంబరావు | 52 |
| 5. | లేఖ | | 58 |

| పాఠం | కంఠస్థ పద్యాలు | పుట సంఖ్య |
|---|---|---|
| 2. | ఫిరదౌసి | 4, 6, 8 |
| 6. | పుష్ప విలాపం 2 | 28 |
| 7. | నీతి పద్యాలు 1, 2, 3, 4 | 36 |
| 8. | ముక్తి 7 | 44 |
| 9. | దాతృత్వం 3, 10 | 48, 49 |
| 10. | ద్రౌపది వేదన 1, 6 | 55, 56 |


పాఠాలలో * గుర్తున్న పద్యాలు కంఠస్థ పద్యాలు

@KTBS NOT TO BE REPUBLISHED

# పద్యభాగం

## 1. కర్షకా !

–కాళోజీ

I4Y6H8

[ఈ కవితాఖండిక కవి కర్షకుని సంబోధించి రాసినది. చెమటోడ్చి కష్టించి భూమిదున్ని పండించడం తన బతుకు తెరువుగా, వృత్తి ధర్మంగా భావించేరైతు ఈ లోకపు బ్రతుకుకే మూలాధారమని ఈ కవిత వ్యక్తీకరిస్తోంది.

"తిండి కలిగితేనే కండకలదోయ్; కండగలవాడే మనిషోయ్" అన్నాడు మహాకవి గురజాడ. ఆ తిండిని జగత్తుకు అందించే అన్నదాత కర్షకుడు. జాతికి అన్నం పెట్టేరైతు దేశానికి వెన్నెముక. అట్టి రైతన్నను సంబోధించిన ఈ గేయం రైతన్న ప్రాముఖ్యాన్ని బహుముఖాల వ్యక్తీకరించే రచన.

ఈ కవితా రచయిత కాళోజీ. అసలు పేరు 'రఘువీర్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరావు రాంరాజా కాళోజీ' కాగా, తన పేరును 'నారాయణరావు'గా మార్చుకొన్నారు. కాళోజీ అనేది అతని ఇంటిపేరు. ఇదే అతని కలం పేరు కూడా. కర్నాటక రాష్ట్రంలోని, విజయపురం జిల్లాలో ఉన్న 'రట్టహళ్ళి' ఇతని స్వగ్రామంకాగా, తెలంగాణాలోని వరంగల్‌లో స్థిరపడ్డారు. ఈయన 1914 సెప్టెంబర్ 9న జన్మించారు.

ఈయన రచనలలో 'నాగొడవ' కవితా సంపుటి ప్రసిద్ధమైనది. ఇది కాక 'కాళోజీ కథలు', 'బాపూ ! బాపూ బాపూ' అనేవి ఈయన రచనలు.

**"నేను ప్రస్తుతాన్ని; నిన్నటి స్వప్నాన్ని ;**
**రేపటి జ్ఞాపకాన్ని; గతానికి శిఖరాన్ని"**

అంటూ తన కవితా లక్ష్యాన్ని ప్రకటించిన ఈ ప్రజాకవిని అనేక అవార్డులు వరించాయి.

ఈ ప్రజాకవి 2002వ సంవత్సరం నవంబర్ 13వ తేదీన కన్నుమూశారు.]

NOT TO BE REPUBLISHED @KTBS

1. నర్తకుని నాట్యాలు గాయకుని గానాలు
వాదకుని వాద్యాలు శిల్పకుని శిల్పాలు
చిత్రకుని చిత్రాలు అంగనల అందాలు
కందర్పు కయ్యాలు కవిరాజు కావ్యాలు
కర్షకా ! నీ కట్టు కదలినన్నాళ్ళే

2. దాంభికుని తత్త్వాలు మాంత్రికుని మంత్రాలు
తాంత్రికుని తంత్రాలు
గురువుల గోప్యాలు గుడు గుడు గుంచాలు
దేవుళ్ళ తిరునాళ్ళు దివ్య నదీ తీర్థాలు
కర్షకా ! నీ కట్టు కదలినన్నాళ్ళే

3. ధార్మికుని దానాలు పండితుని భాష్యాలు
జ్యోతిషుని జోస్యాలు తార్కికుని తర్కాలు
వర్తకుని వ్యాజ్యాలు వకీళ్ళ వాదాలు
సైనికుని శౌర్యాలు యాంత్రికుని యంత్రాలు
యోధుల యుద్ధాలు రాజుల రాజ్యాలు
కర్షకా ! నీ కట్టు కదలినన్నాళ్ళే

**కొత్తపదాలు**:

| | | | |
|---|---|---|---|
| అంగనలు | తత్త్వాలు | కందర్పుడు | తంత్రాలు |
| కయ్యాలు | తర్కాలు | కట్టు | దాంభికుడు |
| గోప్యాలు | భాష్యాలు | చిత్రకుడు | శౌర్యాలు |

**అర్థాలు** :

నర్తకుడు = నాట్యగాడు

వాదకుడు = వాద్యగాడు

చిత్రకుడు = బొమ్మలను గీసేవాడు

కందర్పుడు = మన్మథుడు

© KTBS NOT TO BE REPUBLISHED

దాంభికుడు = గర్వితుడు

తాంత్రికుడు = తంత్రవిద్యతెలిసినవాడు

గోప్యాలు = రహస్యాలు

తీర్థాలు = పుణ్యనదులు

తార్కికుడు = తర్కశాస్త్రం తెలిసినవాడు

శౌర్యము = పరాక్రమం

అంగన = స్త్రీ

కట్టు = నాగలికొన భాగంలో ఉండే ఇనుపముల్లు

తత్త్వం = స్వభావం

భాష్యాలు = సూత్రవ్యాఖ్యానాలు

**సారాంశం** :

కూడు, గూడు, గుడ్డ, అనేవి మనుష్యుని ప్రాథమిక అవసరాలు. ఆ అవసరాలలో ప్రథమమైనది కూడు. రెక్కలు ముక్కలు చేసుకొని పంటపెట్టి ప్రపంచానికి రైతన్న అన్నం పెడ్తేనే మానసికోల్లాసాలు, మనోవికాసాలు కలిగించే సంగీత సాహిత్యాలు, చిత్రలేఖనం, శిల్పకళలవంటి అరవైనాలుగు కళల పోషణ, సౌందర్య పోషణ, సరసం, విరహం, విరసం, ప్రేమ, ప్రణయం వంటిచేష్టలు కొనసాగుతాయి.

గర్వితులగర్వాలు, మంత్రాంగాలు, తాంత్రికుల సిద్ధాంతాలు, ఉపాయాలు, గురువుల రహస్యాలు, చివరకు దేవుళ్ళ తిరునాళ్ళు, పుష్కరాలు మొదలైన ఆధ్యాత్మిక క్రియలు కూడా సజావుగా సాగటానికి కారణం కర్షకుని కృషియే.

దానధర్మాలు, పండితుల భాష్యాలు, జోస్యాలు, తర్కాలు, తగవులు, వాదోపవాదాలు, పరాక్రమ ప్రదర్శనలు, యంత్రశక్తి, యుద్ధాలు, రాజ్యనిర్మాణాలు, రాజ్యవిస్తరణలు, మొదలయిన లౌకికక్రియలు కొనసాగాలన్నా రైతు నాగలి సాగాలి.

@KTBS NOT TO BE REPUBLISHED

**వ్యుత్పత్త్యర్థాలు** :

| | | | | |
|---|---|---|---|---|
| నర్తకుడు | = | నర్తించువాడు | - | నాట్యగాడు. |
| వాదకుడు | = | వాద్యాలను వాయించేవాడు | - | వాద్యగాడు |
| గాయకుడు | = | గానం చేసేవాడు | - | గాయకుడు (పాడేవాడు) |
| చిత్రకుడు | = | చిత్రాలను చిత్రించేవాడు | - | చిత్రకారుడు. |
| కందర్పుడు | = | కుత్సితమైన దర్పం కలవాడు | - | మన్మథుడు |
| దాంభికుడు | = | దంభం కలవాడు | - | గర్వితుడు. |
| తాంత్రికుడు | = | తంత్రాలు చేసేవాడు | - | తంత్రగాడు. |
| శిల్పకుడు | = | శిల్పాలను చెక్కేవాడు | - | శిల్పి |
| కర్షకుడు | = | కృషిచేసేవాడు | - | రైతు. |

**నానార్థాలు**:

| | | |
|---|---|---|
| చిత్రాలు | = | బొమ్మలు ; విచిత్రాలు ; చలనచిత్రాలు |
| తీర్థము | = | పవిత్రమైన జలం ; పుణ్యనది ; మంచి నీళ్ళు ; |
| రాజు | = | క్షత్రియుడు ; ప్రభువు ; చంద్రుడు ; |
| దాంభికుడు | = | గర్వితుడు ; మోసగాడు ; ప్రగల్భుడు ; |
| అందం | = | సౌందర్యం ; చెలువు ; సుందరం ; |

**ప్రకృతి వికృతులు** :

| | | |
|---|---|---|
| కావ్యం | = | కబ్బం |
| యంత్రం | = | జంత్రం |
| దైవం | = | దయ్యం |
| జ్యోతిషం | = | జోస్యం |
| యోధుడు | = | జోదు |
| చిత్రం | = | సిత్రం |

NOT TO BE REPUBLISHED @KTBS

**పర్యాయ పదాలు**:

| | | |
|---|---|---|
| అంగన | - | స్త్రీ; ఇంతి; అబల; లలన; ఆడది; అతివ; వనిత |
| కయ్యాలు | - | తగవులు; జగడాలు; యుద్ధాలు; సమరాలు |
| వర్తకుడు | - | వ్యాపారి; బేహారి; వణిజుడు; క్రయవిక్రయకుడు. |
| జ్యోతిషుడు | - | జ్యోతిష్కుడు; దైవజ్ఞుడు. |
| యోధుడు | - | సైనికుడు; వీరుడు; భటుడు; సిపాయి. |
| రాజు | - | నృపతి; భూపాలుడు; పాలకుడు; ప్రభువు; నృపాలుడు. |
| దేవుడు | - | భగవంతుడు; పరమాత్ముడు; సర్వవ్యాపి; ఈశ్వరుడు. |

**జతపర్చండి**:

| | |
|---|---|
| నర్తకుడు | యంత్రాలు |
| వాదకుడు | చిత్రాలు |
| చిత్రకుడు | నాట్యాలు |
| కవిరాజు | తిరునాళ్ళు |
| దేవుళ్ళు | వాద్యాలు |
| యాంత్రికుడు | కావ్యాలు |

**చిన్న ప్రశ్నలు**:

1. నర్తకుడు ఏమి చేస్తాడు ?
2. గానాలు చేసేవారు ఎవరు ?
3. శిల్పాలు చెక్కేవారు ఎవరు ?
4. వాదకుడు ఏమి చేస్తాడు ?
5. దాంభికుడు అంటే ఎవరు ?
6. దానాలు చేసేవారు ఎవరు ?
7. భాష్యాలు చెప్పేవారు ఎవరు ?
8. జ్యోతిషుడు ఏమి చెప్తాడు ?
9. తర్కాలు చేసేవారు ఎవరు ?
10. వకీళ్ళ వృత్తి ఏమిటి ?
11. శౌర్యం కలిగినవారు ఎవరు ?
12. కర్షకుని సాధనం ఏది ?

@KTBS NOT TO BE REPUBLISHED

**పెద్ద ప్రశ్నలు :**

1) మీ పాఠ్య భాగంలో పేర్కొనబడిన కళాకారులు ఎవరు ?

2) మీ పాఠ్య భాగంలో పేర్కొనబడిన కళలు ఏవి ?

3) కర్షకుని ప్రాధాన్యం ఎట్టిది ?



# ౨. పిరదౌసి

S1M5V7

గుర్రం జాషువా –

[ఆధునిక కాలంలో వెలువడిన ప్రాచీనరీతి పద్యకావ్యాలను పరిచయం చేసే ఉద్దేశంతో 8 పద్యాలను ఈ పాఠ్యాంశంలో పొందుపరచడమయినది. ఆడి తప్పి ఎదుటివారి మనస్సును గాయపరచడం మహాపాతకం అనీ, ఇలాంటి అకృత్యాన్ని ఆ భగవంతుడు కూడామెచ్చడనీ, ఎవడు సత్యవాక్యాన్ని అతిక్రమించడో వాడే ధన్యుడు అనే జీవితపు విలువల్ని ఈ పాఠ్యాంశం బోధిస్తుంది. ఈ పాఠ్యాంశ రచయిత గుర్రం జాషువా.

నవ్యాంధ్రకవితాలోకంలో సుప్రసిద్ధుడయిన కవి జాషువా. ఈయన అక్టోబర్ 28, 1895వ సంవత్సరంలో జన్మించారు. వీరి కవితలో సాంఘిక స్పృహ, దేశభక్తి, కులమతనిరసన, అణగారినవారి ఆవేదన, కులమతబేధ నిరసన వ్యక్తమౌతుంది. వీరి కావ్యాలలో 'ఫిరదౌసి'; 'గబ్బిలం'; 'నేతాజి'; 'ముంతాజ్‌మహల్' అనేవి సుప్రసిద్ధాలు. ఇవికాక వీరు అనేక ఖండికలు రచించారు. వీరు రచించిన 'క్రీస్తుచరిత్ర' కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు లభించింది.

'కళాప్రపూర్ణ', 'కవితా విశారద', 'కవికోకిల', 'నవయుగకవి చక్రవర్తి', అనే బిరుదులు వీరిని అలరించాయి. వీరు కొంతకాలం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా కూడా ఉన్నారు. జాషువాగారు 24 జులై 1971వ సంవత్సరంలో పరమపదించారు.

ఈ పాఠం 'పిరదౌసి' కావ్యంలోనిది. గజనీమహమ్మద్ పారసీకకవులలో అగ్రగణ్యుడనిపించుకొన్న 'పిరదౌసి'ని కొలువుకు పిలిచి తన జైత్ర యాత్రలు శాశ్వతమయ్యేటట్లు 'షానామా' (రాజచరిత్ర) అనేగ్రంథాన్ని రాసి తనకు అంకితం చేయమన్నాడు. అందుకుగాను ఆకావ్యంలోని ఒక్కొక్క పద్యానికి ఒక్కొక్క దీనారం (బంగారు నాణెం) ఇస్తానని మక్కామసీదు సాక్షిగా వాగ్దానం చేశాడు. ఫిరదౌసి అందుకు అంగీకరించి ముప్పయి సంవత్సరాలు శ్రమించి అరవై వేల పద్యాలను రచించి రాజుకు అంకితం ఇచ్చాడు. ఏకారణం చేతనో రాజు బంగారునాణేలకు బదులుగా వెండినాణేలను పంపాడు.

తన ఆశాసౌధం కుప్పకూలగా కవి మిగుల దుఃఖించి ఆ వెండినాణేలను రాజుకు తిప్పిపంపుతూ, నిందా పూర్వకంగా రాసిన లేఖాంశాలే ఈ పాఠ్యాంశం]



© TBS NOT TO BE REPUBLISHED

1) ఓ సుల్తాను మహమ్మదూ! కృతక విద్యుద్దీపముల్ నమ్మియా
శా సౌధంబును గట్టికొంటినది నిస్సారంపుటాకాశమై
నా సర్వస్వము దొంగిలించి నరకానం గూలిపోయెన్; వృథా
యాస ప్రాప్తిగ నిల్చినాఁడనొక దుఃఖాక్రాంత లోకంబునన్ !

2) పూని ఖరాసికిన్ మనుజ భుక్తినొసంగెడు రాతిగుండెసు
ల్తానులకస్మదీయ కవితాసుధఁజిందిన పాతకంబు నా
పై నటనం బొనర్చినది; వాస్తవమిట్టి స్వయంకృతైకదో
షానల దగ్ధమై చనిన యర్థము నాకు లభింపఁబోవునే !

3) ఇంక విషాదగీతములకే మిగిలెన్ రసహీనమై మషీ
పంకము నా కలమ్మున; నభాగ్యుడనైతి వయః పటుత్వమున్
గ్రుంకె శరీరమందలముకొన్నది వార్ధక భూతమీ నిరా
శాంకిత బాష్పముల్ఫలములైనవి ముప్పదియేండ్ల సేవకున్ !

✦ 4) ఒక్కొక్క పద్దియంబునకు నొక్కొక నెత్తురు బొట్టు మేనిలో
దక్కువగా రచించితి; వృథాశ్రమయయ్యెఁ గులీనుడైనరా
జిక్కరణిన్ మృషల్వలుకునే ? కవితా ఋణమీయకుండునే
నిక్కమెఱుంగనైతి గజనీసులతానుమహమ్మదగ్రణీ !

5) అల్లా తోడని పల్కి నా పసిఁడి కావ్యద్రవ్యమున్ వెండితోఁ
జెల్లింపన్ దొరకొన్నటక్కరివి; నీచే బూజితుండైనచో
నల్లాకున్ సుఖమే ? మహమ్మదు నృపాలా! సత్యవాక్యం బెవం
డుల్లంఘింపడొ వాడెపో నరుడు, ధన్యుండిద్ధరామండలిన్ !

✦ 6) హాయిగ నీ యశస్సు వెలయంగల చక్కని మేడకట్టిదీ
ర్ఘాయువు బోసినాడను త్వదన్వయవల్లికి వట్టి చేతులన్
బోయెద నంధ కారమున మున్గి; సుఖంబులఁ బ్రొద్దు గ్రుంకెరా
జా! యికఁదాండవించెద భయంకర ఖేద తమాల వాటికన్ !

©KTBS NOT TO BE REPUBLISHED

7) చిరముగ బానిసీని నభిషేక మొనర్చితి మల్లెపూవుట
త్తరులొలికించి; మాయజలతారునరాదుగదా పసిండి, యో
కటకు తురుష్క భూపతి! యఖండమహీవలయంబునందు, నా
శిరమున, బోసికొంటిని నశింపని దుఃఖపుటగ్ని ఖండముల్.

8) అలసట దీర్చుకొందును మహమ్మదురాజులతో సమాధి శ
య్యల పయి ముప్పదేడుల ప్రయాసకు డెందము గందిపోయెని
ర్మలమగు చిత్తశాంతికింక మార్గము లేదెనలేని పండువె
న్నెల గురియించు నా కవిత లభించెనసత్యవాదికిన్.

**కొత్తపదాలు** :

| | | | |
|---|---|---|---|
| అఖండ మహీవలయము | అగ్రణి | అర్థము | అభాగ్యుడు |
| అస్మదీయ | ఇక్కరణిన్ | కవితాఋణం | కవితా సుధ |
| కులీనుడు | క్రుంకు | కృతకం | కందిపోవు |
| కటకు | తురుష్క | భూపతి | ఖరాసి |
| ఖేదతమాలవాటిక | చిరము | టక్కరి | డెందము |
| త్వదన్వయవల్లి | తాండవించు | దోషానల దగ్ధం | దుఃఖపుటగ్నిఖండములు |
| ధరామండలి | నిక్కము | నిస్సారం | నృపాలా |
| ప్రయాస | పసిడి | పాతకం | ఫలము |
| భుక్తి | మేను | మాయాజాలం | మృషలు |
| మషీపంకం | యశస్సు | రసహీనం | వయఃపటుత్వం |
| వాస్తవం | వార్ధక భూతం | విషాద గీతములు | స్వయంకృతైక |
| సౌధం | | | |

**అర్థాలు**:

కృతకం=సహజం; సౌధం=మేడ; నిస్సారం=బలహీనం; ప్రాప్తి=లాభం;ఖరాసి=రాబందు; దుఃఖ+ఆక్రాంతం = దుఃఖంతో కూడిన; భుక్తి = ఆహారం; రాతి గుండె = కఠిన హృదయం; అస్మదీయ = నాయొక్క; సుధ = అమృతం; పాతకం = పాపం; దోషం = పాపం/తప్పు;

అనిలం=అగ్ని; అర్థము=ధనం; దగ్ధం=కాలిపోవడం; విషాదం=దుఃఖం; రసహీనం=నీరసము;

@KTBS NOT TO BE REPUBLISHED

మషీ = మసి/సిరా; పటుత్వం = బలం; వార్ధక్యం = ముసలితనం; మేను = శరీరం; నిరాశ + అంకిత = నిరాశతో కూడిన; ఫలం=ఫలితం; కరణిన్=విధంగా; కులీనుడు=మంచి వంశంలో పుట్టినవాడు; మృష=అబద్ధం; నిక్కం=నిజం; అగ్రణీ=మొదటివాడు, శ్రేష్ఠుడు; ద్రవ్యం=ధనం; దొరకొన్న= పూనుకొన్న; టక్కరి=మోసగాడు; ఉల్లంఘింపడు=అతిక్రమింపడు; ధరామండలి = భూమండలం; త్వత్ = నీయొక్క; అన్వయం = వంశం; వల్లి=తీగె; అంధకారం = చీకటి; క్రుంకె = మునిగెను; తాండవించు = తిరుగు; ఖేదం =దుఃఖం; తమాలం=చీకటి; వాటిక=ప్రదేశం; చిరం=స్థిరం; మాయ=మోసం; జలతారు=జరీ/సరిగ; పసిండి=బంగారు; కఱకు=కఠినమైన; అఖండ=ముక్కలుకాని; మహీవలయం=భూమండలం; అగ్నిఖండముల = నిప్పులు; ప్రయాస = అలసట, కష్టం; డెందము = మనస్సు; కందిపోయె = వాడిపోయె; ఎనలేని=లెక్కలేని, ఎక్కువైన; నిర్మలం=స్వచ్ఛం; ఏడులు=సంవత్సరములు; తురుష్కభూపతి = మహమ్మదీయరాజు;

**సారాంశం**:

1. ఓ సుల్తాను మహమ్మదూ ! కృత్రిమ దీపాలను నమ్మి నేను కట్టుకొన్న ఆశలమేడలు బలహీనమైన ఆకాశమై నా సర్వస్వాన్ని దొంగిలించి నరకంలో కూలిపోయింది. చివరకు నా కష్టమంతా వ్యర్థంకాగా దుఃఖం మాత్రమే మిగిలింది.
2. చేజేతులా మానవులను రాబందులకు ఆహారంగా ఇచ్చెడి కఠినాత్ములయిన సుల్తానులకు నా కవితామృతాన్ని చిందించిన పాపానికి నాకు ధనం లభించదు.
3. ఇంక నా కలం నుండి విషాదగీతాలు మాత్రమే వెలువడుతాయి. వయస్సు పై బడింది. ముసలితనం వలన శరీరంలో శక్తి నశించింది. ముప్పై సంవత్సరాల సేవకు ఫలితంగా కేవలం నిరాశతో కూడిన కన్నీళ్ళు మాత్రమే దక్కాయి.
4. ఓ రాజశ్రేష్ఠా ! ఒక్కొక్క పద్యరచనకు నా శరీరంలోని ఒక్కొక్క రక్తపుబొట్టును వెచ్చించాను. ఆ శ్రమ అంతా వృథా అయింది. మంచివంశంలో పుట్టినవాడు ఈ విధంగా కవితాఋణం తీర్చకుండా అసత్యమాడుతాడా ? నిజం తెలుసుకోలేకున్నాను.
5. ఓ రాజా ! కావ్యం రచించినందుకు బంగారు నాణేలిస్తానని వెండినాణేలిచ్చిన మోసగాడివి నువ్వు. నీవంటి అసత్యవాది పూజలచే అల్లాకు సుఖముండదు. ఆడిన మాట తప్పనివాడే ఈ భూమండలంలో ధన్యుడు.
6. ఓ రాజా ! నీ కీర్తిని గ్రంథస్థం చేసి మీ వంశానికి శాశ్వతత్వం చేకూర్చిన ఫలితంగా వట్టి చేతులతో చీకటిలో కలసిపోతున్నాను. నా జీవితంలో సుఖాలు అస్తమించాయి. ఇకపై అంతా భయంకరమైన చీకట్లే.

© KTBS NOT TO BE REPUBLISHED

7. కఠినాత్ముడవయిన ఓ రాజా! ఒకబానిసను మల్లెపూవుటత్తరులతో చిరకాలం అభిషేకించినందుకు నాకు నేనై ఎన్నటికీ నశించని దుఃఖం అనే నిప్పుల్ని నాతలపై పోసుకొన్నాను. ఈ ప్రపంచంలో నకిలీ జరీనుండి బంగారు లభించదు కదా!

8. ఇంతకాలం శ్రమించిన నేను సుల్తానుల సమాధులపై అలసట తీర్చుకొంటాను. ముప్పై సంవత్సరాల శ్రమకు నా మనస్సు క్రుంగి పోయింది. నిర్మలమైన మనశ్శాంతి నాకు లేదు. నిర్మలమైన పండువెన్నెలను వెదజల్లే నా కవిత అసత్యవాది అయిన నీకు లభించింది.

**నానార్థాలు** :

| | | |
|---|---|---|
| భుక్తి | = | తిండి; అనుభవం |
| అర్థం | = | పదంయొక్క అర్థం; ధనం |
| సుధ | = | సున్నం; అమృతం |
| భూతం | = | ప్రాణి; గతం |
| రాజు | = | ప్రభువు; చంద్రుడు |
| నెత్తురు | = | రక్తం; రుధిరం; |
| ధర | = | వెల; భూమి |
| ఫలం | = | పండు; ఫలితం |
| బొట్టు | = | చుక్క, బిందువు, నీటి బొట్టు |
| చినుకు | = | బిందువు |

**వ్యుత్పత్త్యర్థాలు** :

| | | | | |
|---|---|---|---|---|
| సౌధం | - | సుధతో కట్టబడినది | - | మేడ |
| నృపాలుడు | - | నరులను పాలించువాడు | - | రాజు |
| భూపతి | - | భూమికి పతి/భర్త | - | రాజు |
| మనుజుడు | - | మనువంశంలో జన్మించినవాడు | - | మనిషి |

NOT TO BE REPUBLISHED ©KTBS

**పర్యాయపదాలు :**

| | | |
|---|---|---|
| ఆకాశం | = | అంబరం; గగనం |
| మనుజుడు | = | మానవుడు; నరుడు |
| పాతకం | = | పాపం; దోషం |
| శరీరం | = | మేను; దేహం |
| రాజు | = | భూపతి; నృపాలుడు |
| ఖేదం | = | దుఃఖం; శోకం |
| భయం | = | భీతి; వెరుపు |
| తమాలం | = | చీకటి; అంధకారం |
| బాష్పములు | = | కన్నీళ్ళు; అశ్రువులు |
| పటుత్వం | = | బలం; శక్తి |
| ప్రొద్దు | = | కాలం; సమయం |
| క్రుంకు | = | అస్తమించు; మునుగు |
| వార్ధకం | = | వృద్ధాప్యం; ముసలితనం; జర |
| టక్కరి | = | మోసగాడు; వంచకుడు |
| వెండి | = | రజితం; శ్వేతం |

**వ్యతిరేక పదాలు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కృతకం | × | సహజం | సత్యం | × | అసత్యం |
| ఆశ | × | నిరాశ | సుఖం | × | దుఃఖం |
| ఆయాసం | × | అనాయాసం | దీర్ఘం | × | హ్రస్వం |
| సారం | × | నిస్సారం | నిర్మలం | × | మలినం |
| వాస్తవం | × | అవాస్తవం | ఫలం | × | నిష్ఫలం |
| అస్మదీయ | × | తస్మదీయ | శాంతి | × | అశాంతి |
| రసం | × | నీరసం | ఖేదం | × | మోదం |
| దోషం | × | నిర్దోషం | కఠిను | × | మృదువు |
| అఖండం | × | ఖండం | | | |

© KTBS NOT TO BE REPUBLISHED

**ప్రకృతి - వికృతులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆశ | – | ఆస | మషి | – | మసి |
| ఆకాశం | – | ఆకసం | భుక్తి | – | బుత్తి |
| నిజం | – | నిక్కం | అగ్ని | – | అగ్గి |
| దీపం | – | దివ్వె | ప్రొద్దు | – | పొద్దు |
| దోషం | – | దోసం | కావ్యం | – | కబ్బం |

## వ్యాకరణాంశాలు

**సంధులు** :

1. వృథ + ఆయాసం = వృథాయాసం (సవర్ణదీర్ఘసంధి)

(వృథ్ + ఆ = వృథా)

2. దుఃఖ + ఆక్రాంతం = దుఃఖాక్రాంతం (సవర్ణదీర్ఘసంధి)

(ఖ్ + అ + ఆ = ఖా)

సూత్రం: హ్రస్వ, దీర్ఘాలయిన అ, ఇ, ఉ, ఋ, అనే అచ్చులకు అవే అచ్చులు (సవర్ణాచ్చులు) పరమైతే రెండింటికీ కలిపి వాటిదీర్ఘాలు వస్తాయి.

(వి. సూ. ఆదేశం అంటే ఉన్న అక్షరాన్ని పోగొట్టి దాని స్థానంలో వేరే అక్షరం రావడం. ఏక + ఆదేశం అంటే రెండింటికి కలిపి ఒక్కటే రావడం)

3. ఈ + కరణిన్ = ఇక్కరణిన్ (త్రికసంధి)

సూత్రం: ఆ, ఈ, ఏ, లను దీర్ఘాచ్చులను త్రికములు అంటారు.

త్రికము, (ఆ, ఈ, ఏ, ల) మీది అసంయుక్త హల్లునకు ద్విత్వము బహుళముగానగు

ఈ + కరణిన్ = ఈక్కరణిన్

ద్విరుక్తమగు హల్లుపరమగునపుడు దీర్ఘమైన అచ్చు హ్రస్వంగా మారుతుంది. ఇక్కరణిన్

వి. సూ : ఒక హల్లు వేరొక హల్లుతో కూడి ఉండడం సంయుక్తం.

ఒక హల్లు అదే హల్లుతో కూడి ఉండడం ద్విత్వం / ద్విరుక్తం

@KTBS NOT TO BE REPUBLISHED

4. ఋణము + ఈయకుండునే = ఋణమీయకుండునే

ఉత్వసంధి (లేక) ఉకారసంధి : హ్రస్వ ఉకారమునకు (ఉత్తునకు) అచ్చు పరమగునపుడు సంధి నిత్యము.

**సమాసాలు**:

1. కృతక విద్యుద్దీపముల్ - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. నిస్సారంపుటాకాశం - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
3. రాతిగుండె - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
4. నిరాశాంకిత బాష్పములు - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

విశేషణం మొదటి పదంగా గల సమాసం విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం. ఈ సమాసంలో రెండవ పదం యొక్క అర్థానికి ప్రాధాన్యం ఉంటుంది.

ముప్పదేడులు - ద్విగుసమాసం

ద్విగు సమాసంలో సంఖ్యావాచకం పూర్వ (మొదటి) పదంగా ఉంటుంది.

**క్రింది ప్రశ్నలకు ఒకటి / రెండు వాక్యాలలో జవాబులు రాయండి**:

1. కవి కట్టు కొన్న సౌధం ఏది ?
2. కవి దేనిని నమ్మి సౌధాన్ని కట్టుకొన్నాడు ?
3. సుల్తానులు ఎటువంటివారు ?
4. కవి చేసిన పాపం ఏమిటి ?
5. కవి కలంలోని సిరా ఇంక దేనికి మిగిలింది ?
6. ముప్పది సంవత్సరాల ప్రయాసకు కవికి లభించిన ఫలం ఏమిటి ?
7. ఒక్కొక్క పద్యాన్ని కవి దేనిని ధారపోసి రచించాడు ?
8. కులీనుడు ఏమి చేయడు ?
9. కవికి సుల్తాను చేసిన మోసం ఎట్టిది ?
10. ఎవరు పూజిస్తే అల్లాకు సుఖముండదు ?
11. కవి సుల్తాను వంశానికి ఏమి చేశాడు ?

©KTBS NOT TO BE REPUBLISHED

12. కవి సుల్తానును దేనితో అభిషేకించాడు ?

13. కవి ఎక్కడ అలసట తీర్చుకొందునన్నాడు ?

14. కవి యొక్క కావ్యం ఎట్టివానికి లభించింది ?

15. నిజమైన నరుడు ఎవడు ?

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి**

1. కవి ఎందుకు దుఃఖాక్రాంతలోకంలో నిలిచాడు ?
2. కవికి ఎందుకు ధనం (అర్థము) లభించదు ?
3. ముప్పదియేండ్ల సేవ ఏ విధంగ కవిని బాధించింది ?
4. కవి తెలుసుకోలేని నిజం ఏది ?
5. సుల్తాను నరుడు ఎట్లు కాడు ?
6. కవి ఎందుకు భయంకరమైన చీకట్లలో సంచరిస్తానన్నాడు ?
7. కవి ఎందుకు దుఃఖపుటగ్ని ఖండాలను తన తలపై పోసుకొన్నాడు ?
8. కవికి చిత్తశాంతి ఎందుకు లేదు ?

©KTBS NOT TO BE REPUBLISHED

## Abdul Kalam Quotes

1. "Great dreams of great dreamers are always transcended."
2. God, our Creator, has stored within our minds and personalities, great potential strength and ability. Prayer helps us tap and develop these powers."

# ౩. లోకాలోకనం

X6Q2H1

డా. సి. నారాయణ రెడ్డి–

[ఆధునిక కవులలో డా. సి. నారాయణ రెడ్డి ప్రసిద్ధులు. వీరి రచన 'విశ్వంభర'కు జ్ఞానపీఠ పురస్కారం లభించింది. గేయ కవిత్వంలోనూ వచన కవిత్వంలోనూ కూడా వీరి ప్రతిభ అసాధారణమైంది. ఉపన్యాసకుడుగా, పరిశోధకుడుగా, వ్యాసకర్తగా, కవిగా, వివిధ సాహిత్య ప్రక్రియలలో ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. సినిమా పాటలకు సాహిత్య పరిమళమద్దిన కలం ఈయనది.

'లోకాలోకనం' అనే ఈ ఖండిక 'దివ్వెలమువ్వలు' అనే కవితా సంపుటినుంచి గ్రహించడం జరిగింది. మనుషులమధ్య భేదభావాలుండరాదని కవి ప్రబోధించాడు. మానవత్వమే గొప్పదని ఈ కవితలో చాటాడు.

మనుషులుగా జన్మించాక మానవత్వమే పరమ సత్యంగా అంగీకరించాలి. దానికి మించిన విలువ లేదు. ఆ విలువలను పాటించిన వ్యక్తికి జగమంతా ఒకే కుటుంబం. ఆ దృష్టితో సాగిన గేయమిది.

ఆధునిక కవిత్వం గురించి పరిచయం చేయడం ఈ పాఠం ఉద్దేశం]

1. ఆకసము బీజ ప్రదాతగ
అవనియే ఒక ఆది మాతగ
కానగల్గిన మానవునకు జ
గజ్జనాళి ఒకే కుటుంబము:

2. నింగి లోపల లేవు ఎల్లలు
నీరధిని కనరావు ఎల్లలు
ఎందుకీ ధరణీతలమ్మున
ఇరుకు వాడలు ! ఇనుప గోడలు ?

3. అన్ని జాతుల కొకే సూర్యుడు
అన్ని నేలలకొకే చంద్రుడు
అయినచో జాత్యహంకారము
ఆటవిక తత్త్వమ్ము గాదా ?

@KTBS NOT TO BE REPUBLISHED

4. ఏ కులము వెన్నెలది ? తెమ్మెర
లెట్టి జాతికి చెందినట్టివి ?
అట్టిదేకద మానవత్వము
అన్నిటికి ఎత్తైన సత్యము

5. ఊహలే రెక్కలుగ జేసి, మ
హోన్నతముగా ఎగసి చూచిన
వసుధయంతయు కన్పడును పసి
వాడు విసిరిన బంతి పోలిక

6. ఒక అహంత మనస్సులో వే
రూను తొల్తగ ; దాని బాహిర
శాఖలే 'నా దేశమిది నా
జాతి యిది' యను భావరేఖలు

7. ఆత్మ పాలసముద్రమటు నిం
డార విచ్చిన దండి మనిషికి
విశ్వగోళము పండువెన్నెల
వెన్నులొరిగిన పంట పొలమగు

8. మనసునంటిన అహంభావము
మంచు మాదిరి కరగిపోయిన
మనిషి లోపలి దేవతాత్వము
మణీముకురము వోలె భాసిలు

9. స్నేహపవమానము అగస్త్య ఋ
షీంద్రు పోలిక సాగిపోయిన
నెత్తి బిగిసిన గిరులు సైతము
మెత్తబడి మును సాగిలంబడు.

@KTBS NOT TO BE REPUBLISHED

10. మనుషులందరు అన్నదమ్ముల
మాదిర జీవింప గల్గిన
మర్త్యలోకమె దివ్య పదవికి
మారుపేరై పరిమళించును

11. చంద్రమండల మందుకొన ధీ
శక్తులను మెచ్చించు కన్న
మానవుని దేవతగ మార్చెడు
మార్గమును కనుగొనుట మిన్న

**కొత్త పదాల పట్టిక :**

బీజ ప్రదాత; అవని; ఆదిమాత; జాత్యహంకారము; వసుధ; విశ్వగోళము; మర్త్యలోకము; జగజ్జనాళి; ఆటవికతత్త్వము; అహంత; మణీముకురము; దివ్యపదవి; తెమ్మెర; భావరేఖలు; పవమానము; ధీశక్తులు;

**అర్థాలు :**

1. లోక + ఆలోకనం = లోకాన్ని పరిశీలనగా చూడటం
2. ఆకసము = ఆకాశం
3. బీజప్రదాత = తండ్రి
4. జగత్ + జనాళి = ప్రపంచంలోని జన సమూహం
5. నింగి = ఆకాశం
6. నీరధి = సముద్రం
7. ధరణీతలము = భూమి
8. జాతి + అహంకారము = తమ జాతి గురించి పొగరుబోతుతనం చూపడం
9. ఆటవిక = అడవికి సంబంధించిన
10. తెమ్మెర = చిరుగాలి
11. మహా + ఉన్నతము = చాలా ఎత్తైనది; గొప్పది
12. అహంత = అహంభావి
13. బాహిర = బాహ్య

NOT TO BE REPUBLISHED
@KTBS

14. విశ్వగోళము = విశ్వమనే గోళము

15. దేవతాత్వము = దైవత్వం

16. మణీముకురము = అద్దం

17. భాసిలు = ప్రకాశించు

18. పవమానము = గాలి

19. ఋషి + ఇంద్రుడు = ఋషులలో శ్రేష్ఠుడు

20. గిరులు = కొండలు

21. సైతము = కూడా

22. మర్త్యలోకము = మానవలోకము

23. దివ్యపదవి = స్వర్గము

24. ధీశక్తులు = బుద్ధిశక్తులు

## సారాంశం

1. ఆకాశాన్ని తండ్రిగా, భూమిని తల్లిగా చూడగల్గిన మనిషికి ప్రపంచమంతా ఒక కుటుంబంగా అనిపిస్తుంది.
2. ఆకాశానికి హద్దులు లేవు. సముద్రానికి హద్దులు లేవు. అలాంటప్పుడు ఈ భూమి పై ఎందుకిలా మనుషుల మధ్య భేదభావాలు.
3. అన్ని జాతుల వారికి సూర్యుడు ఒకడే. అన్ని నేలలకూ ఒకే చంద్రుడు. అలా అయినపుడు జాతుల మధ్య ఈ అహంకారాలు ఆటవిక తత్త్వం కదా !
4. వెన్నెలకు కులమేముంది ? పిల్ల గాలులు ఏ జాతికి చెందినవి ? మానవత్వం కూడా అలాంటిదే. అది అన్నిటికంటె ఉన్నతమైన సత్యం.
5. ఊహలను రెక్కలుగా చేసుకొని, ఉన్నతంగా ఎగసి చూసినట్లైతే , భూగోళమంతా పసివాడు విసిరిన ఒక బంతిలాగ కనిపిస్తుంది.
6. ఒక అహంభావం మనసులో వేరూనుతుంది. దానికి బాహ్యంగా కనిపించే శాఖలే "ఇది నా దేశం ఇది నా జాతి" అనే ఆలోచనలు.
7. ఆత్మ అనే పాలసముద్రం పొంగిన మనిషికి ప్రపంచమంతా పండువెన్నెలలో నిండుగా పండిన పంట పొలమవుతుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

8. మనసును అంటుకొని ఉన్న అహంభావం ఏ మనిషిలో మంచులాగా కరిగి పోతుందో, అలాంటి వ్యక్తిలో దైవత్వం అద్దం లాగా ప్రకాశిస్తుంది.

9. స్నేహము అనే గాలి అగస్త్య ఋషిలాగా సాగితే, తలలు ఎగిరేసి నిలిచిన కొండల వంటి వారు కూడా మెత్తబడి, సాగిల బడతారు.

10. మనుషులందరూ అన్న దమ్ములలాగా జీవించాలి. అలా జీవిస్తే మానవలోకం స్వర్గానికి మారుపేరులాగా ఉంటుంది.

11. చంద్రమండలాన్ని చేరుకోవడానికి బుద్ధి బలాలను వెచ్చిస్తారు. దానికంటె, మనిషిని దేవునిగా మార్చే మార్గాన్ని కనుక్కోవడమే మిన్న.

## వ్యాకరణాంశాలు

**పర్యాయపదాలు :**

| | | |
|---|---|---|
| ఆకసము | = | ఆకాశము, నింగి, గగనము |
| అవని | = | వసుధ, ధరణీతలము, భూమి, వసుంధర |
| జగత్తు | = | లోకము, ప్రపంచము, విశ్వము |

**వ్యుత్పత్త్యర్థాలు :**

| | | |
|---|---|---|
| బీజప్రదాత | = | బీజమును ప్రసాదించి జన్మనిచ్చువాడు (తండ్రి) |
| అహంభావము | = | 'నేను కర్తను' అనే భావం (పొగరు) |
| మర్త్యలోకము | = | మరణించే లోకము (మానవలోకం) |

**ప్రకృతి - వికృతులు**

| | | |
|---|---|---|
| ప్రకృతి | - | వికృతి |
| ఆకాశము | - | ఆకసము |
| చంద్రుడు | - | చందురుడు |
| సూర్యుడు | - | సూరీడు |
| స్నేహము | - | నెయ్యము |
| అటవి | - | అడవి |
| ఋషి | - | రుసి |

@KTBS NOT TO BE REPUBLISHED

**సంధులు** :

1. జగత్ + జనాళి = జగజ్జనాళి
2. జాతి + అహంకారము = జాత్యహంకారము
3. మహా + ఉన్నతము = మహోన్నతము
4. నిండు + ఆర = నిండార
5. ఋషి + ఇంద్ర = ఋషీంద్ర

**సమాసాలు : విగ్రహ వాక్యాలు .**

1. బీజప్రదాత = బీజమును ప్రసాదించెడివాడు (తండ్రి); బహువ్రీహి సమాసం
2. పాలసముద్రము = పాలతోకూడిన సముద్రము; తృతీయా తత్పురుష సమాసము
3. పండువెన్నెల = తెల్లగా పూచిన వెన్నెల; విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
4. స్నేహ పవమానము = స్నేహమనెడిగాలి; రూపక సమాసము
5. దివ్యపదవి = దివ్యమైన పదవి; విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

©KTBS NOT TO BE REPUBLISHED

# ప్రశ్నలు

**ఈ క్రింది ప్రశ్నలకు ఐదు పంక్తులు మించని సమాధానం రాయండి.**

1. ఎలాంటి మనిషికి ప్రపంచం ఒకే కుంటుంబంగా కనిపిస్తుంది ?
2. మహోన్నత సత్యమేది ?

**ఈ క్రింది ప్రశ్నలకు పది పంక్తులకు మించని సమాధానం రాయండి ?**

1. ఈ గేయంలో మానవత్వం గురించి కవి అభిప్రాయాలేమిటి ?
2. ఈ గేయంలోని అంశాల ఆధారంగా మీకు మానవత్వం గురించి కలిగిన అవగాహనను తెల్పండి ?

# 4. కన్యక

N7P4N8

గురజాడ అప్పారావు –

[కీ. శే. గురజాడ వేంకట అప్పారావు 1862వ సంవత్సరంలో జన్మించారు. వ్యావహారిక భాషగా తెలుగు వికసించడానికి వెలుగు బాట వేసిన మహాకవి గురజాడ. సంఘసంస్కరణకు దారి చూపే రచనలు చేసిన ధీశాలి. 'కన్యాశుల్కం' నాటకం గురజాడ రచనలలో చాలా ప్రసిద్ధమైంది. ఆధునిక కథానికలకు గురజాడ మొదటివారు. 'ముత్యాలసరం' అన్న ఛందస్సులో అనేక గేయాలు రచించారు. దేశభక్తి, పూర్ణమ్మ, లవణ రాజు కల, కన్యక మొదలైనవి ప్రముఖమైన వీరి గేయరచనలు. సామాన్య పాఠకులు నిఘంటువుల సహాయం లేకుండా చదువుకొని ఆనందించే సరళ రీతిలో వీరిశైలి ఉంటుంది. ఆధునిక భావాలతో, వ్యవహార భాషలో, కొత్త పద్ధతిలో రచనలు చేసిన గురజాడ అప్పారావు నవయుగ వైతాళికునిగా ప్రసిద్ధి చెందారు. కన్యక అనే ఈ పాఠ్యభాగం 'ముత్యాలసరాలు' గ్రంథంలోనిది.

'కన్యక' పెళ్ళి వయస్సు వచ్చిన అందగత్తె. ఒకనాడు ఆమె దుర్గాదేవి పూజకై ఆలయానికి బయలు దేరుతుంది. అప్పుడు అటువైపు నుంచి వచ్చిన ఆ పట్టణపు రాజు ఆమెను పొందడానికి ప్రయత్నం చేయబోతాడు. అగ్నిసాక్షిగా పెళ్లిచేసుకోవడం మంచిదని ఆమె తండ్రి రాజును కోరుతాడు. అందుకు రాజు అంగీకరించక అహంకారంతో కన్యకను ఏకంగా ఎత్తుకు పోవాలని ఆలయాన్ని సమీపిస్తాడు, అందుకు కన్యక ఆక్రోశిస్తుంది. ఆత్మాహుతి చేసుకుంటుంది. ఆత్మాహుతికి ముందు మేలుకొలుపుగా తనవారికి ఆత్మాభిమానాన్ని ప్రబోధిస్తుంది. ఇది కన్యకలోని ఇతి వృత్తం.

రాజైనా, ప్రజలైనావారి ఆత్మాభిమానం వారికుంటుంది. సమాజంలో ఎవరి ఆత్మగౌరవాన్ని వారు కాపాడుకోవాలి. ఆ విషయాన్ని ఈ పాఠం సూచిస్తుంది]

1. భక్తి పరవశమైన మనసున
దుర్గనప్పుడు కొలిచి, కన్యక
ముక్తి వేడుచు వూడ్చి నగలను
శక్తికర్పించెన్.

2. దుర్గ కొలనున గ్రుంకి పిమ్మట
రక్త గంధం, రక్తమాల్యం
దాల్చి, గుండం చుట్టు నిలిచిన
జనుల కిట్లనియెన్

©KTBS NOT TO BE REPUBLISHED

3. అన్నలారా ! తండ్రులారా !
ఆలకించండొక్క విన్నప
మాడు బిడ్డల కాసు కొనుటకు
ఆశలేదొక్కో !

4. పట్టమేలే రాజు అయితే
రాజు నేలే దైవముండడొ !
పరువు నిలుపను పౌరుషము మీ
కేల కలుగదొకో !

5. విద్య నేర్చిన వాడు విప్రుడు
వీర్యముండిన వాడు క్షత్రియు
డన్న పెద్దల ధర్మపద్ధతి
మరచి, పదవులకై

6. ఆశచేయక, కాసు వీసం
కలిగివుంటే చాలుననుకొని
వీర్య మెరుగక, విద్యనేర్చక
బుద్ధి మాలినచో

7. కలుగవా యిక్కట్లు ! మేల్కొని
బుద్ధి బలమును బాహు బలమును
పెంచి, దైవమునందు భారం
వుంచి, రాజులలో

8. రాజులై మనుడయ్య ఇట్లని
కన్య నరపతి కప్పుడెదురై
నాలుగడుగులు నడిచి ముందుకు
పలికె నీరీతిన్

9. "పట్ట పగలే నట్టి వీధిని
పట్టబోరే జార చోరులు !
పట్టదలచితివింక నీవొక
పట్ట మేలే రాజువట !

© KTBS NOT TO BE REPUBLISHED

10. కండకావరమెక్కి నీవీ
దుండగము తలపెట్టినందుకు
వుండదా వొక దైవమంటూ
వుండి వూర్కొనునా !

11. పట్టమేలే రాజువైతే
పట్టు నన్నిపుడ"నుచు కన్యక
చుట్టుముట్టిన మంటలోనికి
మట్టి తాజనియెన్

12. పట్టమేలే రాజు గర్వం
మట్టి గలిసెను, కోటపేటలు
కూలి నక్కల కాటపట్టై
అమరె

13. పట్టమేలే రాజు పోయెను
మట్టిగలసెను కోటపేటలు
పదం పద్యం పట్టి నిలిచెను
కీర్తులపకీర్తుల్.

©KTBS
BE REPUBLISHED



## కొత్తపదాలు

ఆటపట్టు; కాసుకొనుట; కాసువీసం; కోటపేటలు; కండకావరం; గుండం; జారచోరులు; దుండగం; పరవశం; రక్తగంధం; రక్తమాల్యం.

## అర్థాలు

ముక్తి = మోక్షం, విడుపు, స్వేచ్ఛ; రక్తగంధం = ఎఱ్ఱని చందనం; రక్తమాల్యం = ఎఱ్ఱనైన పూలదండ; దుండగం = దుష్టచేష్ట; ఊడ్చి = శరీరంపై ఏమీ లేకుండా తీసివేసి; కాసుకొనుటకు = కాచుకోవటానికి, రక్షించుకోవడానికి; పట్నము/పట్టణము = నగరం.

## సారాంశం :

1. కన్యక రాజు బారినుంచి తనవారెవరూ తనను రక్షించలేరని గ్రహించి మోక్షం కోరుతూ ఆత్మాహుతికై సిద్ధమవుతుంది. కోవెలను చేరి పరవశంతో దుర్గాదేవిని పూజించటానికి ముందుగా నగలన్నింటిని తీసి ఆదుర్గాదేవికి అర్పిస్తుంది.
2. ఆ తరువాత కొలనులో స్నానంచేసి ఎఱ్ఱని చందనం, ఎఱ్ఱని పూలదండను ధరించి అగ్నిగుండం దగ్గరకు వచ్చింది. నిప్పులగుండం చుట్టూ నిర్వీర్యులై నిలిచి వినోదం చూస్తున్న జనులతో ఇలా అంటున్నది.
3. అన్నలారా ! ఓ తండ్రులారా ! నా విన్నపం వినండి, ఆడబిడ్డల్ని రక్షించుకోవాలనే ఆశలేదా ?
4. ఆ దుర్మార్గుడు పట్టణాన్ని ఏలే రాజని భయపడుతున్నారా ? అతన్ని కూడా పాలించే మరోమహా ప్రభువు దేవుడున్నాడు కదా ! పరువు నిలపండి, పౌరుషం చూపండి.
5. గొప్పవాడితో తగవని భయమా ? ఎవరు గొప్పవారు ? ఎవరు తక్కువవారు ? విద్య నేర్చిన వాడే బ్రాహ్మణుడు. శక్తి కలిగిన వాడు క్షత్రియుడు. ఇది పెద్దలు చెప్పిన ధర్మ పద్ధతి. ఈ ధర్మసూక్ష్మాన్ని తెలుసుకోలేక పదవులకై ఆశ పడక కేవలం డబ్బు మాత్రం కలిగివుంటేచాలు. ఈ ప్రపంచంలో అన్నీ చేయగలమనుకొంటారు.
6. అందుకే మీ కళ్ల ముందే మీ ఆడబిడ్డపై జరుగనున్న దౌర్జన్యాన్ని ఆపలేక చేతులు ముడుచుకొని చూస్తున్నారు. మీలో శక్తిలేదు. మీకు చదువు రాదు. అందుకే మీలో బుద్ధి నశించింది. మీలోని వివేకాన్ని కూడా కోల్పోతున్నారు. కాబట్టి కోల్పోతున్నది నన్ను మాత్రమే కాదని గ్రహించండి.

© KTBS NOT TO BE REPUBLISHED

7&8. ఇప్పటికైనా మేల్కొనండి. కాలం మించి పోలేదు, బుద్ధిబలాన్ని భుజబలాన్ని పెంచుకొని దేవుడి మీద భారం వేసి బ్రతకండి. అంటూ కన్యక హితబోధ చేస్తుండగానే రాజు ఎదురయ్యాడు. కన్యక రాజుతో ఇలా అన్నది.

9. పట్టపగలే నడివీధిలో నన్ను చెరపట్టాలని చూస్తున్నావు. ఇది దొరలు చేసే పని కాదు. దుర్మార్గులు చేసే పని. కామాంధులు చేసే పని. పైగా నీవూ ఓ రాజువి !

10. కండకావరంతో నీవీ కీడు చేయాలనుకుంటున్నందుకు నిన్ను శిక్షించడానికి ఒక దైవం అంటూ ఉండదా ? అది ఉంటే ఊరుకుంటుందా ? చూద్దాం.

11. అధికారంతో అన్నీ అబ్బుతాయని భ్రమ పడుతున్నావు. పాలించే ప్రభువునని ఎగిసి పడుతున్నావు. మిడిసి పడుతున్నావు. ఏదీ చూద్దాం. నన్ను పట్టుకో అంటూ మంటల్లోకి దూకేసింది. అందరు చూస్తుండగానే కాలి బూడిదయి పోయింది కన్యక.

12. అంతా తన కైవసం అనుకున్న రాజు గర్వం ఏమైంది ? మట్టి గొట్టుక పోయింది. కోటలూ పేటలూ కూలి పోయాయి. అంతా కూసే నక్కలకు ఆటపట్టుగా మారి పోయింది. చూశారా !

13. పట్టణమేలే రాజు పోయాడు. వాడి రాజ్యమూ పోయింది. కీర్తులు, అపకీర్తులు మాత్రం అలాగే నిలిచి పోయాయి.

@KTBS
NOT TO BE REPUBLISHED

## ప్రకృతి - వికృతి

| | | |
|---|---|---|
| భక్తి | - | బత్తి |
| కన్య | - | కన్నె, కన్నియ |
| ముక్తి | - | ముకుతి |
| శక్తి | - | సత్తి |
| విద్య | - | విద్దె |
| భారం | - | బరువు |
| దైవం | - | దయ్యం |
| పట్టణం | - | పత్తనం |
| ఆశ | - | ఆస |
| గర్వం | - | గరువం |
| కీర్తి | - | కీరుతి |

## వ్యతిరేక పదాలు

| | | |
|---|---|---|
| విద్య | × | అవిద్య |
| ఆశ | × | నిరాశ |
| గర్వి | × | నిగర్వి |
| కీర్తి | × | అపకీర్తి |

**ఈ కింది ప్రశ్నలకు ఒకటి రెండు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. కన్యక ఎవరిని కొలిచింది?
2. కన్యక దేన్ని కోరుతూ ఆత్మాహుతికి సిద్ధమౌతుంది?
3. కన్యక కొలనులో స్నానం చేసి వేటిని ధరించింది?
4. విద్య నేర్చిన వాడెవరు?
5. శక్తి కలిగిన వాడెవరు?
6. కన్యక రాజుతో ఏమన్నది?

**కింది ప్రశ్నలకు పది పంక్తుల్లో జవాబు రాయండి.**

1. కన్యక పాత్రను గురించి మీ అభిప్రాయం రాయండి?
2. ఈ పాఠం ద్వారా గురజాడ అందించిన సందేశం ఏమిటో వివరించండి?

@KTBS
NOT TO BE REPUBLISHED

## Swami Vevekananda Quotes

1. Respect: Respect your Parents, your teachers and your elders.
2. Love: Love your country, your culture and your ancestores.
3. Service: Serve the poor, the illiterate and the diseased.
4. Self- Discipline: Discipline your body, your senses and your mind.
5. Self- Control: Control your words, your thoughts and your actions.

# 5. పుష్ప విలాపం

Z9I5C4

జంధ్యాల పాపయ్య శాస్త్రి –

[ఈ పాఠ్యభాగం జంధ్యాల పాపయ్యశాస్త్రి రచించిన 'ఉదయశ్రీ' నుండి తీసుకోబడింది. వీరు ఆగష్టు 4, 1912న జన్మించారు. వీరు 'కరుణ శ్రీ' అనే కలం పేరుతో ప్రసిద్ధికెక్కారు. వీరి రచనలలో కరుణశ్రీ, ఉదయశ్రీ, విజయశ్రీ, కళ్యాణకల్పవల్లి మిక్కిలి పేరు పొందాయి. కరుణామయి పేరుతో నాటికను, తెలుగుబాల శతకాన్ని కూడ కరుణశ్రీ రచించారు. సంప్రదాయాన్ని, అభ్యుదయాన్ని మేళవించిన కవిగా సాహిత్యంలో స్థానాన్ని సంపాదించారు. వీరి పద్యరచనాశైలి సరళంగా, మధురంగా ఉంటుంది. మానవులకువలె పూలకు కూడా మనస్సు ఉంటే అవి ఎలా బాధపడతాయో కవి ఈ పాఠ్యభాగంలో రసాత్మకంగా వర్ణించారు. కవిపూల మొక్క దగ్గరికి వెళ్ళి పూలు కోయడానికి ప్రయత్నించగా పూలు తమ బాధను అతడితో చెప్పుకొన్న వైనం ఇందలి విషయం]

1. చేతులారంగ నిన్ను పూజించు కొరకు
కోడి కూయంగనే మేలుకొంటి నేను
గంగలో మున్గి ధౌత వల్కలము గట్టి
పూలు గొనితేర నరిగితి పుష్పవనికి

✦ 2. నేనొక పూల మొక్కకడ నిల్చి చివాలున కొమ్మవంచిగో
రానెడు నంతలోన విరులన్నియు జాలిగనోళ్ళు విప్పిమా
ప్రాణము తీతువా యనుచు బావురుమన్నవి కృంగిపోతినా
మానసమందెదోతళుకు మన్నది పుష్పవిలాప కావ్యమై

3. తల్లియొడిలోన తలిరాకు తల్పమందు
ఆడుకొను మమ్ములను బుట్టలందు చిదిమి
అమ్ముకొందువె మోక్ష విత్తమ్ము కొరకు
హృదయమేలేని నీ పూజలెందుకోయి ?

4. జడమతుల మేము; జ్ఞానవంతుడవు నీవు;
బుద్ధియున్నది; భావ సమృద్ధిగలదు
బండబారెనటోయి నీ గుండెకాయ
శివునికై పూయదె నాల్గు చిన్న పూలు

© KTBS NOT TO BE REPUBLISHED

5. ఊలు దారాలతో గొంతుకురిబిగించి
గుండెలోనుండి సూదులు గ్రుచ్చికూర్చి
ముడచుకొందురు ముచ్చట ముడుల మమ్ము
అకట ! దయ లేనివారు మీయాడవారు.

6. గుండె తడిలేక నూనెతో వండిపిండి
అత్తరులు చేసి మా పేద నెత్తురులను
కంపు దేహాలపై గుమాయింపు కొరకు
పులుముకొందురు హంత ! మీకులమువారు.

7. అక్కట హాయిమేయు మహిషాసురులెందరో నాల్గు ప్రక్కలన్
ప్రక్కలమీద చల్లుకొని, మాపసిమేనులు పాడు కాళ్ళతో
ద్రొక్కుచు దొర్లి దొర్లి మఱురోజుదయాననె వాడివత్తలై
రెక్కలు జారి పోన్ పరిహరింతురు మమ్మల బెంటదిబ్బపై.

8. మా వెలలేని ముగ్ధ సుకుమార సుగంధ మరంద మాధురీ
జీవితమెల్ల మీకయి త్యజించి కృశించి నశించిపోయె; మా
యౌవనమెల్ల కొల్లగొని ఆపయి చీపురుతోడ చిమ్మిమ
మ్మావల పారబోతురుగదా నరజాతికి నీతి యున్నదా !

9. బుద్ధదేవుని భూమిలో పుట్టినావు
సహజమగు ప్రేమ నీలోన చచ్చెనేమి ?
అందమును హత్యచేసెడి హంతకుండ !
మైలపడిపోయెనోయి నీ మనుజ జన్మ.

10. పూజలేకున్న బాబు నీ పున్నెమాయె !
కోయ బోకుము మాపేద కుత్తుకలను
అకట చేసేత మమ్ముల హత్యచేసి
బాపుకొన బోవు ఆ మహాభాగ్యమేమి ?

11. ఇట్లు పుష్పాలు నన్ను చీవాట్లు పెట్టి
నట్లుగాన్ పూలుకోయ చేయాడలేదు
ఏమితోచక దేవరకెరుకసేయ
వట్టి చేతులతో ఇటు వచ్చినాను.

©KTBS NOT TO BE REPUBLISHED



## కొత్తపదాలు

అత్తరులు; కృంగిపోవు; గుమాయింపు; తలిరాకు; తల్పము; తళుకుమనుట; ధౌతవల్కలము; బావురుమను; మహిషాసురులు; ముగ్ధ; మైలపడు; హాయిమేయు

## అర్థాలు

ధౌత = ఉతికిన, శుభ్రమైన, తెల్లనిది; వల్కలము = వస్త్రం, బట్ట; అరుగుట = వెళ్ళుట; చివాలున = తటాలున ఒక్కసారిగా; బావురుమను = గట్టిగా ఏడ్చు; తలిరాకు = చిగురుటాకు; తల్పము = శయ్య, పాన్పు; విత్తం = ధనం, సంపద; గుమాయింపు = సువాసన; పులుము = రుద్దు, రాసుకోవడం; హాయిమేయు = విలాసమైన జీవితం, సుఖ జీవితంగడుపు; మహిషాసురులు = రాక్షసస్వభావం గల్గినవారు; అసురులు = రాక్షసులు; మేను = శరీరం; వత్తలై = నలిగి పోయి; ముగ్ధ = అమాయకమైన; సుకుమారం = కోమలం; సుగంధ = పరిమళం; త్యజించి = వదిలి పెట్టి; చిమ్మి = ఊడ్చి; రెక్కలు = రేకులు; మైలపడు = అంటరానిది, మలినపడు; అత్తరు = సుగంధతైలం; విలాపం = దుఃఖం.

**సారాంశం :**

1. ఓ స్వామీ ! నిన్ను చేతులారా పూజించాలనుకొన్నాను. కోడి కూయటంతోనే నిద్ర లేచి, గంగా నదిలో స్నానం చేసి ఉతికిన బట్టలు ధరించాను. తోటలోకి పూలకోసం వెళ్ళాను.

2. ఓ స్వామీ ! నేను పూల మొక్క దగ్గర నిలుచుని ఒక్కసారిగా కొమ్మనువంచి గోటితో పువ్వుని తుంచబోయాను. పూలన్నీ జాలిగా తమ నోళ్ళు తెరచి మా ప్రాణాలను తీస్తావా ! అంటూ బిగ్గరగా ఏడ్చాయి. నేను బాధతో కుంగి పోయాను. ఆ సమయంలో నా మనసులో మెదిలిన మెరపులాంటి భావాలు పుష్పవిలాప కావ్యమయింది.

3. తల్లిలాంటి మొక్క ఒడిలో చిగురుటాకు పరుపు మీద ఉండి ఆడుకొంటూ ఉంటాం. అలా స్వేచ్ఛతో ఉన్న మమ్మల్ని కోసి బుట్టలలోనింపి మోక్షమనెడి సంపద కోసం మీరు అమ్ముకొంటారు. మా బాధను అర్థం చేసుకొనే మనసు లేని నీ పూజలు ఎందుకు ?

4. మేము తెలివి లేనివారం. మరి నీవు తెలివి గలవాడివి. నీకు మనసున్నది. దానికి ఆలోచించే సామర్థ్యం ఉంది. అన్నీ ఉండి కూడా నీ మనసు బండలాగా మారిందా !

5. దారంతో మా గొంతుల్ని బంధిస్తారు. సూదులతో గుచ్చి దండగా మారుస్తారు. ఆ దండల్ని అందమైన జడల్లో అలంకరించుకొంటారు. ఈ ఆడవారికి కూడా మాపై ఏ మాత్రం దయలేదు కదా !

6. మమ్మల్ని నూనెలో వేసి వండి, పిండి, బలహీనులమైన మారక్తాన్ని అత్తరులుగా మారుస్తారు. వాటిని సువాసన కొరకు మీ కంపు కొట్టే శరీరాలపై పూసుకొంటారు. ఇది న్యాయమేనా ?

7. అయ్యో ! విలాస జీవతం గడిపే రాక్షస స్వభావులెందరో ఉన్నారు. వాళ్ళు పరుపుల మీద నాలుగు వైపులా మమ్ములను చల్లుకుంటారు. మా లేత శరీరాలను కాళ్ళతో తొక్కుతారు. మాపై దొర్లుతారు. మరుసటి రోజు ఉదయాన మేము వాడి వత్తలై పోయి రేకులు జారిపోయి ఉంటాము. అటువంటి మమ్ములను పెంటదిబ్బల పై పడేస్తారు.

8. విలువైన, అమాయకమైన, కోమలమైన, పరిమళ భరితమైన మామధుర జీవితాలు మీ కోసం త్యజింపబడి, కృశించి, నశించాయి, మా యౌవనాన్ని కొల్ల గొట్టి, అటు తర్వాత చీపురుతో మమ్మల్ని ఊడ్చి పడేస్తారు. అసలు మనుష్యజాతికి నీతి అనేది ఉందా ?

NOT TO BE REPUBLISHED ©KTBS

9. అహింసను, కరుణను బోధించి, ఆచరించి చూపిన బుద్ధుడు జన్మించిన భరతభూమిలో పుట్టావు. అలాంటి భూమిలో పుట్టిన నీలో సహజంగా ఉండవలసిన కరుణ, ప్రేమ లోపించాయా ? మమ్మల్ని మా అందాల్ని నశింపజేస్తున్నావు. దీనితో నీ మానవ జన్మమే వ్యర్థమవుతున్నది కదా !

10. నీవు పూజ చేయనంత మాత్రాన ఏ నష్టం వాటిల్లదు. దానికై మాలాంటి బలహీన ప్రాణుల గొంతుపిసికి చంపవద్దు. అలా మమ్మల్ని నీ చేతులారా చంపి, నీవు పొందే గొప్ప ప్రయోజన మేమిటి ?

11. ఓ స్వామీ ! ఇలా పూలు నాతో కఠినంగా మాట్లాడినట్లుగా నా మనసుకు తోచింది. అప్పుడు పూలుకోయడానికి నాకు చేయి రాలేదు. ఏమి చేయాలో అర్థంకాక నీకు చెప్పాలనుకొన్నాను. అందుకే వట్టి చేతులతో ఇలా వచ్చాను.

## నానార్థాలు

కరము–చేయి, మిక్కిలి, తొండము; కొమ్మ-స్త్రీ , చెట్టు కొమ్మ; దయ- జాలి, దయాగుణము; అంబరం-ఆకాశం, వస్త్రం.

## పర్యాయ పదాలు

| | | |
|---|---|---|
| నెత్తురు | – | రక్తం, రుధిరం |
| నరుడు | – | మనిషి, మానవుడు, మనుజుడు |
| మేను | – | శరీరం, దేహం, కాయం |
| అసురులు | – | రాక్షసులు, దైత్యులు |
| ప్రక్క | – | పరుపు, శయ్య, పాన్పు |

## ప్రకృతి వికృతులు

| | | |
|---|---|---|
| భాగ్యం | – | బాగ్గెం |
| జట | – | జడ |
| దైవం | – | దయ్యం |
| యౌవనం | – | జవ్వనం |
| హృదయం | – | ఎద, ఎడద |
| పుణ్యం | – | పున్నెం |
| శయ్య | – | సెజ్జ |

NOT TO BE REPUBLISHED @KTBS

## వ్యతిరేక పదాలు

| | | |
|---|---|---|
| పుణ్యం | × | పాపం |
| జ్ఞానం | × | అజ్ఞానం |
| దయ | × | నిర్దయ |
| పుట్టడం | × | గిట్టడం |
| చీవాట్లు | × | పొగడ్తలు |
| భాగ్యం | × | నిర్భాగ్యం |
| కంపు | × | సువాసన |

## రూపాంతరాలు

| | | |
|---|---|---|
| పూలు | – | పూవులు, పువ్వులు |
| గుండె | – | గుండియ |
| మున్గి | – | మునిగి |

## సంధులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| చేతులు | + | ఆరంగ | = | చేతులారంగ | ఉకారసంధి |
| పున్నెము | + | ఆయె | = | పున్నెమాయె | ఉకారసంధి |
| భాగ్యము | + | ఏమి | = | భాగ్యమేమి | ఉకారసంధి |
| గోరు | + | ఆనెడు | = | గోరానెడు | ఉకారసంధి |
| దేవరకు | + | ఎరుక | = | దేవరకెరుక | ఉకారసంధి |
| పూజలు | + | ఎందుకోయి | = | పూజలెందుకోయి | ఉకారసంధి |
| తలిరు | + | ఆకు | = | తలిరాకు | ఉకారసంధి |
| బుట్టలు | + | అందు | = | బుట్టలందు | ఉకారసంధి |
| చేయి | + | ఆడలేదు | = | చేయాడలేదు | ఇకారసంధి |
| మహిష | + | అసురులు | = | మహిషాసురులు | సవర్ణదీర్ఘసంధి |
| మమ్ము | + | ఆవల | = | మమ్మావల | ఉకారసంధి |

@KTBS
NOT TO BE REPUBLISHED

## సమాసాలు

చిన్నపూలు - చిన్నవైన పూలు; విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

మనుజజన్మ - మానవులయొక్క జన్మ; షష్ఠీ తత్పురుష సమాసం

మోక్షసంపద - మోక్షమనెడి సంపద; రూపక సమాసం

మహాభాగ్యం - గొప్పదైన భాగ్యం; విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

## కింది ప్రశ్నలకు ఒకటి, రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి

1. మానవుడు కోడికూయంగనే ఎందుకు మేలుకున్నాడు ?
2. పూలు స్వేచ్ఛతో ఎక్కడ ఆడుకుంటూ ఉన్నాయి ?
3. పూలను కాళ్ళతో త్రొక్కేవాళ్ళు ఎలాంటివారు ?
4. నలిగిన పూలను  ఏమి చేస్తారు ?
5. పూల జీవితాలెటువంటివి ?
6. పూల యౌవనం ఎవరికొరకు త్యజింపబడుతుంది ?
7. పూలు ఎలా తమని హత్య చేయవద్దని అంటున్నాయి ?
8. మానవుడు దేవుని వద్దకు వట్టిచేతులతో ఎందుకు వెళ్ళాడు ?

## కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. మానవుని మనస్సు ఎందుకు బాధతో నిండి పోయింది ?
2. పూలు తమకు, మానవులకు మధ్యగల భేదాన్ని ఏమని చెప్పాయి ?
3. ఆడవారికి దయలేదని పూలు ఎందుకు భావిస్తున్నాయి ?
4. రాక్షస స్వభావులు/మహిషాసురులు ఏ విధంగా పరిహరిస్తారు ?
5. నరజాతికి నీతి లేదనే విషయాన్ని వివరించండి ?
6. మానవులు తమ శరీరాల్ని ఏ విధంగా సువాసనలతో నింపుకొంటారు ?
7. మానవులు మైలపడిపోతారని పూలు ఎందుకు అన్నాయి ?

@KTBS NOT TO BE REPUBLISHED

# గద్యభాగం

D4K6R2

## 1. అసూయ

డా. గంగిశెట్టి శివకుమార్–

[ఈ పాఠ్యభాగం డా. గంగిశెట్టి శివకుమార్ రచించిన 'యథారాజా తథాప్రజా' అనే కథల సంపుటినుండి గ్రహించబడింది. వీరు పిల్లలకథలు రాయడంలో సిద్ధహస్తులు. వీరు రచించిన పిల్లలకథలు చందమామ, బాలమిత్రలలో ప్రచురించబడ్డాయి. వీరు ప్రస్తుతం నెల్లూరు జిల్లాలోని కొమరిక అనే గ్రామంలో ప్రభుత్వోన్నత పాఠశాలలో సైన్సు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.

ప్రతి మానవుడిలోను మంచి గుణాలు, చెడ్డగుణాలని రెండు రకాలు ఉంటాయి. వాటిలో చెడ్డగుణాలు చెడును కలిగిస్తే, మంచి గుణాలు మంచిని కలిగిస్తాయి. మొట్టమొదట చెడ్డగుణాల స్వరూప స్వభావాల్ని తెలుసుకొని, మనిషి వాటిని వదిలించుకోవాలి. మంచి గుణాలను అలవర్చుకొని వాటి సహాయంతో పురోగమించాలి. చెడ్డగుణాల్లో ఈర్ష్య, అసూయ, ద్వేషం చాలా చెడ్డవి. ఇవి ఉంటే మనిషికి మనశ్శాంతి ఉండదు. పైగా ఇతరులకు చెడు కోరుతూనో, చెడుచేస్తూనో ఉంటాడు. కాబట్టి ఈ దుర్గుణాలను రూపుమాపటం అవసరం. అసూయనుంచి బయట పడేదెలాగో, అసూయ కథ చక్కగా తెలియ జేస్తుంది.]

\+ + +

పూర్వం రామాపురం అనే గ్రామంలో బొమ్మలు చెయ్యటంలో ప్రసిద్ధి కెక్కిన శిల్పి ఒకడు ఉండేవాడు. రామదత్తుడూ, సోమదత్తుడూ అని అతనికి ఇద్దరు కొడుకులు ఉండేవాళ్ళు. వీరిద్దరూ పెద్దవాళ్ళయిన తరువాతనే తండ్రి పోయాడు. అప్పటికి రామదత్తుడు బొమ్మలు చెయ్యటంలో తండ్రి అంతటివాడయ్యాడు. తండ్రి నడిపిన బొమ్మల దుకాణాన్ని రామదత్తుడే విజయవంతంగా నడపసాగాడు.

రెండో వాడైన సోమదత్తుడు బొమ్మలు చెయ్యటం నేర్చుకోలేదు. చదువు మీద ఆసక్తివుండి చదువుకున్నాడు. పదహారేళ్ళు వచ్చేసరికి అతను తమగ్రామంలో ఉండేగురువుల వద్ద విద్యాభ్యాసం పూర్తి చేశాడు. పెద్దచదువులు చదవటానికి అతనిఅన్న మధురానగరంలో ఉండే జగన్నాథ పండితుడి వద్దకు పంపాడు.

జగన్నాథ పండితుడి వద్ద చాలామంది శిష్యులుండేవారు. అయినా సోమదత్తుడు ఆయన శిష్యులలో చాలా తెలివిగల వాడనే పేరు తెచ్చుకున్నాడు. దానితో సోమదత్తుడిలో గర్వమూ, అహంకారమూ పెరిగాయి. ఇంతలో జగన్నాథ పండితుడి వద్దకు ఆనందుడనేమరొక శిష్యుడు వచ్చి చేరాడు. ఈ ఆనందుడు అపారమైన తెలివి తేటలూ, ప్రజ్ఞా, ప్రశాంతతా, చక్కని ప్రవర్తనా కలవాడు. అతడి తెలివి తేటలకు అందరూ ఆశ్చర్యపడి, అతన్ని ఎంతో ఆదరంతోనూ, గౌరవంతోనూ చూడసాగారు.

@KTBS NOT TO BE REPUBLISHED

ఆనందుడు అన్నివిధాలా తనకన్నా తెలివిగలవాడు కావటం చూసి సోమదత్తుడికి అసూయ కలిగింది. అది క్రమంగా క్రోధంగా మారింది. అయితే సోమదత్తుడు ఈ విషయాన్ని తనలోనే దాచుకొని, పైకి ఏమాత్రము కనబడనియ్యలేదు.

ఒకనాడు జగన్నాథ పండితుడి శిష్యులందరూ సమిధలు మొదలైన వాటికోసం అరణ్యానికి వెళ్ళారు. సోమదత్తుడు ఆనందుడి భుజంమీద చేయివేసి, ఆప్యాయంగా మాట్లాడుతూ, మిగిలిన శిష్యులనుంచి వేరు చేసి, ఒక నిర్జన ప్రాంతానికి తీసుకువెళ్ళాడు. అతడు ఆనందుణ్ణి కాలి మీద తన్ని వెల్లకిలాపడేసి, దగ్గరలో ఉన్న ఒక పెద్ద రాయి ఎత్తి "ఈ రోజుతో నాకు నీ పీడ వదులుతుంది" అంటూ అరచి, ఆనందుడి తల పగలగొట్టబోయాడు.

ఇంతలో" ఆగు ! ఆగు ! ఏమిటిది" అంటూ కొందరుశిష్యులు అటుగా వస్తూ కేకలు పెట్టారు. సోమదత్తుడు రాయి అవతల పారేసి కాలి, సత్తువకొద్దీ పారిపోయాడు.దిగాలు పడి ఇంటికి వచ్చిన తమ్ముణ్ణి చూసి రామదత్తుడు ఎందుకురా అలా ఉన్నావు ? నీ చదువు అయిపోయిందా ? అని ఆత్రంగా అడిగాడు. సోమదత్తుడు తన అన్నతో జరిగినదంతా చెప్పి బావురుమన్నాడు. అంతావిని రామదత్తుడు తమ్ముణ్ణి ఓదార్చాడు.

కొంత కాలం గడిచింది. ఎక్కడి నుంచో మరొక బొమ్మలు చేసేవాడు రామాపురంవచ్చి రామదత్తుడి దుకాణానికి ఎదురుగా మరొక బొమ్మల దుకాణం పెట్టాడు. కొత్త వింతా, పాత రోతా అన్నట్టు, అందరూ ఆ దుకాణంలో బొమ్మలు కొనసాగారు. సోమదత్తుడు ఇది చూసి నిలకడ మీద నిజం బయటపడుతుందిలే అనుకున్నాడు.

కాని తన అన్న చేసే బొమ్మలు బాగుండటం లేదని కొందరు అనుకోవటం సోమదత్తుడు విన్నాడు. కొత్తవాడు బొమ్మలు చెయ్యటంలో నేర్పరి అయితే కావచ్చుగాని, తన అన్న చేసే బొమ్మలు బాగా ఉండక పోవటం అసాధ్యమని అతనికి అనిపించింది.

ఒకనాడు సోమదత్తుడు అన్న దుకాణానికి బయలుదేరాడు. దారిలో అతనికి, బొమ్మలు కొని వాటిని చూసి మురిసి పోతూ, వచ్చే మనిషి ఒకడు కనిపించాడు. "వాటిని ఎక్కడ కొన్నావు" అని సోమదత్తుడు ఆ మనిషిని అడిగాడు.

"కొత్తవాడిదగ్గర కొన్నాను" అన్నాడు ఆ మనిషి. సోమదత్తుడు ఆ బొమ్మలు తీసుకొని చూస్తే అవి తన అన్న చేసే బొమ్మలలాగే ఉన్నాయి. జనం ఆ కొత్తవాడి బొమ్మల కోసం ఎందుకు ఎగబడుతున్నారో అతనికి అర్థంకాలేదు.

NOT TO BE REPUBLISHED
© KTBS

సోమదత్తుడు దుకాణం చేరేసరికి రామదత్తుడు ఒక బొమ్మను చేస్తున్నాడు. అతని చేతులు పనిచేస్తున్నాయేగాని, అతని కళ్ళు ఎదురు దుకాణంలో బొమ్మలు కొంటున్నవాళ్ళ మీదే ఉన్నాయి. అతని మనసు చేసే పని మీద ఉన్నట్టు లేదు. అతని పక్కనే తయారయిన బొమ్మలు కొన్ని ఉన్నాయి. వాటి తయారుగాని, రంగులుగాని ఎంత మాత్రమూ బాగాలేవు. సోమదత్తుడికి రామదత్తుడి పరిస్థితి అర్థమయింది. రామదత్తుడు తలెత్తి సోమదత్తుడికేసి చూసి "ఏరా, మనదుకాణానికి ఎవరూ రావటం లేదని దిగులు పడుతున్నావా ? ఇలా ఎంతో కాలం సాగదు లే ! గ్రామాధికారికి తృణమో పణమో ముట్టజెప్పి, వాణ్ణిఊళ్ళో నుంచి వెళ్ళగొట్టిస్తాను. ఆ తరువాత జనం చచ్చినట్లు మనదగ్గరే బొమ్మలు కొంటారు" అన్నాడు ఆవేశంగా. కొత్తవాడి పోటీ మూలంగా తన అన్న మనసు చెడి పోయిందనీ, అందుకే బొమ్మలు సరిగా చేయలేక పోతున్నాడనీ సోమదత్తుడు గ్రహించాడు. మరుక్షణమే అతనికి తన చెంపమీద ఎవరోకొట్టి నట్టయింది. వెంటనే అతను ఇంటికి తిరిగి వెళ్ళి, ఆ రోజే మధురానగరానికి బయలు దేరి వెళ్ళాడు.

అతను జగన్నాథ పండితుడి కాళ్ళ మీద పడి, క్షమాపణ చెప్పుకుని, తన చదువు కొనసాగించాడు. ఆనందుడు అతని మీద ఏకక్షా పెట్టుకోలేదు. ఇద్దరు ఆప్తమిత్రులయ్యారు. చివరకు సోమదత్తుడు విద్యాపూర్తి చేసుకొని సమగ్ర పండితుడై తన ఊరికి తిరిగి వచ్చాడు.

తనతమ్ముడు పండితుడై తిరిగి వచ్చినందుకు రామదత్తుడు సంతోషించి, చదువుమాని వచ్చిన వాడివి ఎందుకు తిరిగి వెళ్ళావు అని అడిగాడు.

దానికి సోమదత్తుడు ఇలా అన్నాడు.

"నేను ఒక జీవిత సత్యం నేర్చుకున్నాను.

మనని మించిన వాణ్ణి చూడగానే అసూయ కలగటం సహజం. ఆ అసూయ పట్టుదలగా మారితే మనం పైకి రాగలుగుతాం. అది క్రోధంగా మారితే అవతలివాడి నాశనం కోరి మనం కూడా నాశనమవుతాం. నేను ఆనందుణ్ణి చూసి అసూయ పడ్డాను. నేను చేసిన పొరపాటేమిటో నీద్వారా తెలుసుకున్నాను. నీ పోటీదారు చేసిన బొమ్మలు అంత గొప్పవేమీ కావు. నువ్వు తలుచుకుంటే అంతకన్న బాగా చెయ్యగలవు". రామదత్తుడు నవ్వి," నిజమే, నీకు ఆ సంగతి తెలియడం కోసమే నేను ఒక నాటకం ఆడాను. ఆ పోటీదారు పొరుగూళ్ళో ఉండే నా స్నేహితుడే. వాడు అమ్మినవి నా బొమ్మలే. ఈ నాటకం నీకు లాభించింది" అన్నాడు.

NOT TO BE REPUBLISHED
© KTBS



© KTBS NOT TO BE REPUBLISHED

### 1. కొత్తపదాలు :

అపారం; అసాధ్యం; అసూయ; అహంకారం; ఆత్రం; ఆదరం; ఆశ్చర్యం; ఆసక్తి; ఎగబడు; క్రోధం; కక్ష; క్షమాపణ; గర్వం; గ్రామాధికారి; జీవిత సత్యం; తృణమో పణమో; దుకాణం; దిగులు పడు; నిలకడ; నిర్జన ప్రాంతం; పండితుడు; పరిస్థితి; ప్రజ్ఞ; ప్రశాంతత; పొరుగూరు; పోటీదారు; మరుక్షణం; ముట్టజెప్పు; మురిసి పోవు; విజయవంతం; సత్తువ; సమిధలు.

### 2. అర్థాలు :

దుకాణం=అంగడి; గర్వం=పొగరు; అహంకారం=గర్వం; అపారం=మిక్కిలి; ప్రజ్ఞ=తెలివి; ఆదరం=చేరదీయడం; క్రోధం=కోపం; సమిధలు=యజ్ఞయాగాదులలో ఉపయోగించేపుల్లలు; నిర్జన=జన సంచారం లేని; తృణమో పణమో=ఏదోకొంత.

**3. ప్రకృతి - వికృతులు**

| | | |
|---|---|---|
| శక్తి | – | సత్తువ |
| నిజం | – | నిక్కం |
| సంతోషం | – | సంతసం |
| విద్య | – | విద్దె |
| గౌరవం | – | గారవం |

**4. వ్యతిరేక పదాలు**

| | | |
|---|---|---|
| జయం | × | అపజయం |
| సహజం | × | అసహజం |
| సత్యం | × | అసత్యం |
| సంతోషం | × | విచారం |
| లాభం | × | నష్టం |
| సాధ్యం | × | అసాధ్యం |
| విద్య | × | అవిద్య |
| పండితుడు | × | పామరుడు |

**5. సంధులు**

పదహారు + ఏళ్ళు – పదహారేళ్ళు; ఉకారసంధి

అపారము + ఐన – అపారమైన; ఉకారసంధి

6. **సమాసాలు** :

పెద్దరాయి – పెద్దదైనరాయి; విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

అసాధ్యం – సాధ్యంకానిది; నఞ్‌తత్పురుష సమాసం

గ్రామాధికారి – గ్రామానికి అధికారి; షష్ఠీ తత్పురుష సమాసం

NOT TO BE REPUBLISHED @KTBS

7. **సంక్షిప్త ప్రశ్నలు** :

1. శిల్పి ఎక్కడ ఉండేవాడు ?
2. రామదత్తుడు ఎందులో నేర్పరి ?
3. సోమదత్తునికి దేనిపై ఆసక్తి ఉండేది ?
4. సోమదత్తునిలో ఏంపెరిగింది ?
5. సోమదత్తునికి ఎందుకు అసూయకలిగింది ?
6. శిష్యులందరూ ఎక్కడికి వెళ్ళారు ?
7. రామాపురంలో కొత్తదుకాణం ఎక్కడ పెట్టారు ?
8. సోమదత్తుడు ఏమి నేర్చుకొన్నానని చెప్పాడు ?

8. **కింది ప్రశ్నలకు రెండు, మూడు వాక్యాలలో జవాబు రాయండి.**

1. ఆనందుడు ఎలాంటివాడు ?
2. సోమదత్తుడు ఆనందునిపై పగ ఎలా తీర్చుకోవాలనుకొన్నాడు ?
3. కొత్తవాని బొమ్మలను గూర్చి ప్రజలు ఏమని చెప్పేవారు ?
4. రామదత్తుడు సోమదత్తునితో ఆవేశంగా ఏమన్నాడు ?

9. **కింది ప్రశ్నలకు వివరంగా జవాబు రాయండి** :

1. సోమదత్తునికి అసూయ కలగటానికి కారణమేమి ?
2. సోమదత్తుడు విద్య పూర్తిచేసుకొన్నవిధమెలాంటిది ?
3. సోమదత్తుడు జీవితసత్యాన్ని ఎలానేర్చుకొన్నాడు ?

NOT TO BE REPUBLISHED @KTBS

# ౨. కుటీర పరిశ్రమలు

N5L2A2

డా.ద్వా.నా. శాస్త్రి

[ఈ వ్యాసం డా. ద్వా.నా. శాస్త్రిగారు రచించిన 'వ్యాసలహరి' లోనిది. ఈయన పూర్తి పేరు ద్వాదశి నాగేశ్వర శాస్త్రి. 'సాహిత్యసంస్థలు' అనే విషయం మీద వీరు డాక్టరేట్ పొందారు. వ్యాస రచయితగా, సద్విమర్శకునిగా, పుస్తక సంపాదకునిగా వీరు ఆంధ్రప్రదేశ్‌లో సుప్రసిద్ధులు. కుటీర పరిశ్రమలంటే ఏమిటి ? భారత దేశంలో అనాదిగా కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందిన విధం, ఈ పరిశ్రమలు క్షీణించి పోవడానికి గల కారణాలు, వీటిని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఈ పరిశ్రమల వల్ల కలిగే లాభాలు ఈ పాఠంలో వివరించబడ్డాయి]

+++

ఏ దేశమైనా ఆర్థిక వ్యవస్థ బాగున్నప్పుడే పురోభివృద్ధి సాధించగలుగుతుంది. ఆర్థిక వ్యవస్థకి పరిశ్రమలే ఆధారం. పారిశ్రామికంగా అభివృద్ధి చెందటం ఆధునిక కాలంలో అవసరం, అయితే భారీ పరిశ్రమలు మాత్రమే ఆర్థిక వ్యవస్థకి పునాదులు అనుకోవడం సమంజసం కాదు. వ్యావసాయికదేశమైన భారతదేశంలో వ్యవసాయం కూడా ఒక పరిశ్రమే. పాడిపంటలు కూడా పరిశ్రమే. కాబట్టి పాశ్చాత్య పద్ధతిలోగల యాంత్రిక పారిశ్రామిక విధానమే శరణ్యం కాదు. కుటీరపరిశ్రమల వల్ల దేశ సౌభాగ్యం అభివృద్ధి చెందుతుంది.

కుటీరపరిశ్రమ అంటే గృహపరిశ్రమ. సమాజానికి అవసరమైన వస్తువుల్ని చిన్న పనిముట్ల ద్వారా తక్కువ ఖర్చుతో ఇంట్లోగాని, ఒక చిన్న ప్రదేశంలో గాని తయారు చెయ్యటమే 'కుటీర పరిశ్రమ'. కుటీర పరిశ్రమలకి పెద్ద పెట్టుబడి అవసరం వుండదు. పెద్ద పెద్ద యంత్రాలు అక్కరలేదు. భారత దేశంలో అనాదిగా కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందుతూ వున్నాయి. ప్రాచీన కాలంలో వీటికి గిరాకీ కూడా వుండేది. ప్రజలు కాలపు విలువ తెలుసుకొని తీరిక వేళల్లో కుటీర పరిశ్రమల్లో మునిగేవారు, ఆయా కులాల వారు వంశపారంపర్యంగా కొన్ని పనులు చేస్తూ వుండేవారు. వాటినే కులవృత్తులు అనేవారు. కులవృత్తిని గొప్ప ధర్మంగా భావించేవారు. ఆంగ్లేయుల పరిపాలనవల్ల ఆ కులవృత్తి వ్యవస్థ క్షీణించింది. కుటీర పరిశ్రమలకి పరాయి పాలన గొడ్డలిపెట్టు అయింది. మనదేశంలోని వస్త్రపరిశ్రమ నైపుణ్యాన్ని గ్రీకు చరిత్రకారుడైన ౧వ శతాబ్దినాటి 'ప్లినీ' ఎంతగానో ప్రశంసించాడు. స్వాతంత్ర్యసమరంలో మహాత్మాగాంధీ విదేశీవస్తు బహిష్కరణ చేపట్టాడు. స్వదేశీవస్త్రాన్ని మాత్రమే ధరించాలని ఖాదీ ఉద్యమం ప్రారంభించాడు. అందరూ మగ్గాలుపుచ్చుకొని నూలు వడికారు. గాంధీజి కుటీరపరిశ్రమలకి ప్రాధాన్యం ఇవ్వాలని అనేక మార్లు స్పష్టంగా చెప్పాడు.

నేత, కుమ్మరం, కమ్మరం, వడ్రంగం, కుట్లు, అల్లిక, పాదరక్షలు, తేనె తయారీ, చెక్క వస్తువుల తయారీ, వడ్లను దంపటం, మొదలైనవన్నీ కుటీరపరిశ్రమలే. స్త్రీ పురుష భేదం కానీ, వయో

©KTBS NOT TO BE REPUBLISHED

తారతమ్యం కానీ, కుల భేదాలు కానీ లేకుండా పూర్వం కుటీరపరిశ్రమల్లో మునిగేవారు. డబ్బుకు అమ్మటం, డబ్బు ఇచ్చి కొనుక్కోవటం కన్న వస్తు వినిమయ పద్ధతి అమలులో వుండేది. ఒకరు తయారు చేసినవి మరొకరికి ఇచ్చేవారు. మనదేశం ప్రపంచదేశాల్లో కుటీరపరిశ్రమలుగల గొప్ప దేశంగా జగత్ప్రసిద్ధం చెందింది. మారుతున్న కాలపరిస్థితులవల్ల కుటీర పరిశ్రమలకి ప్రాముఖ్యం తగ్గిపోయింది.అయినా నేటికీ ఆయా వృత్తులలో కౌశలం గల వాళ్ళు లేక పోలేదు. మన దేశపు పనితనానికి వీళ్ళు నిదర్శనంగా నిలుస్తున్నారు. భారతీయులు బుద్ధిబలాన్ని ప్రపంచానికి చాటిచెప్తున్నారు. కొండపల్లి, నిర్మల్ గ్రామాలు బొమ్మల పరిశ్రమకి పేర్గాంచాయి. ఏలూరులో తివాసీల తయారీ, బందరులో అద్దకం, రాజమండ్రి, తెనాలి మొదలైన చోట్ల పెన్నుల తయారీ, బండార్లంక, పొందూరు, ధర్మవరం, వెంకటగిరి, గుంటూరు మొదలైన పట్టణాలలో వస్త్ర వ్యాపారం, కోనసీమలో కొబ్బరి పీచు వస్తువులు– మనవారి కుటీరపరిశ్రమల నైపుణ్యానికి, పనితనానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. తేనె, కోడిగ్రుడ్లు, తినుబండారాలు, పచ్చళ్ళు, నర్సరీ, లేపాక్షి వస్తువులు మొదలైనవి కుటీరపరిశ్రమల వల్ల లభిస్తున్నవే.

పెట్రోలు, విద్యుచ్ఛక్తి , రవాణా సౌకర్యాలు అందుబాటులో వుండటం వల్ల భారీ ఉత్పత్తికి అవకాశం వుండటం వల్ల, ధనాదాయం ఎక్కువవటం వల్ల కుటీర పరిశ్రమలకి ప్రాధాన్యం తగ్గింది. విదేశీ సంస్థలు ఇక్కడ పరిశ్రమలు స్థాపించాయి. ఈ భారీ పరిశ్రమల తాకిడికి తట్టుకోలేక కుటీర పరిశ్రమలు క్షీణించాయి. ప్రజలు కూడా కుటీరపరిశ్రమలో తయారైన వస్తువులను కొనటం లేదు. విదేశీ వస్తువ్యామోహం ప్రబలింది. ఈ పరిస్థితులలో జీవనోపాధి కోసం ఈ వృత్తి పని వారు మరొక పనిని చేపట్టవలసివస్తోంది. యంత్ర పరిశ్రమలు భారీ పరిశ్రమలు అవసరమని కానీ, వాటిని ప్రోత్సహించకూడదని కానీ అర్థం కాదు. భారీపరిశ్రమ ఎంత అవసరమో కుటీరపరిశ్రమలూ అంతే అవసరమని భావించాలి. రెండూ ఉన్నప్పుడే దేశం సర్వవిధాలా స్వయంసమృద్ధి అవుతుంది. ముఖ్యంగా బీద దేశమైన మనకి కుటీరపరిశ్రమల వల్ల విదేశీ మారకం ఆదా అవుతుంది. మనం ఎగుమతి చేసే స్థితిలో వుంటాం. ఈనాడు డంకెల్, గ్యాట్ ఒప్పందాల వల్ల మన స్వదేశ కుటీరపరిశ్రమలకి మరింత విఘాతం కలుగుతోంది. పశ్చిమ దేశాలు, సామ్రాజ్యవాదులు తమ కుయుక్తులతో తమ ఆధిపత్యం కోసం కొన్ని ఒప్పందాలను బలవంతంగా బలహీన దేశాలపై రుద్దుతున్నాయి. ఇది మన దేశ అభివృద్ధిని, స్వయం సమృద్ధిని చూడలేనివారి కుట్ర అని తెలుసుకోలేక పోతున్నాం.

ఆత్మగౌరవం, స్వేచ్ఛాప్రవృత్తి, బుద్ధికుశలత గల కుటీరపరిశ్రమల్ని ప్రభుత్వం ప్రోత్సహించాలి. వృత్తి పనులకి ఆదరణ కల్పించాలి. ఈ కుటీరపరిశ్రమల వల్ల నిరుద్యోగ సమస్య కూడా కొంత పరిష్కారమవుతుంది. డిగ్రీలు లేక పోయినా, సూక్ష్మ పరిజ్ఞానంతో అద్భుత లాఘవంతో వస్తువులు తయారు చేసే ఈ అపూర్వ విద్యా సంప్రదాయాన్ని మనం పరిరక్షించుకోవాలి. గ్రామాభ్యుదయానికీ, నిరుద్యోగ సమస్య నివారణకీ, ఆర్థికాభివృద్ధికీ, దేశ ఔన్నత్యానికీ, సహకారభావానికీ ప్రతీకలుగా నిలుస్తున్న కుటీరపరిశ్రమలకు ప్రోత్సాహం అత్యంతావశ్యకమని చెప్పవచ్చు.



**1. కొత్తపదాలు :**

ఆత్మగౌరవం; ఆధిపత్యం; ఆర్థిక వ్యవస్థ; ఔన్నత్యం; కుయుక్తి; కులవృత్తి; కౌశలం; గొడ్డలి పెట్టు; జగత్ప్రసిద్ధం; తారతమ్యం; నైపుణ్యం; పరిజ్ఞానం; పరిశ్రమ; పశ్చిమదేశాలు; పాడి పంటలు; పారిశ్రామికం; పాశ్చాత్యులు; పురోభివృద్ధి; ప్రాచీనం; ప్రతీక; ప్రాధాన్యం; ప్రాముఖ్యత; ప్రశంసించు; బహిష్కరణ; బుద్ధికుశలత; బుద్ధిబలం; రవాణాసౌకర్యాలు; విదేశీమారకం; వినిమయం; శరణ్యం; సమంజసం; సహకారం; సామ్రాజ్యవాదులు; సౌభాగ్యం; స్వేచ్ఛాప్రవృత్తి; క్షీణించు.

©KTBS NOT TO BE REPUBLISHED

**2. అర్థాలు :**

కుటీర పరిశ్రమలు=గృహపరిశ్రమలు; వృత్తి=పని; ఉపాధి=ఆధారం; పాశ్చాత్యులు=విదేశీయులు; క్షీణించు=తగ్గిపోవు; నైపుణ్యం=నేర్పరితనం; ప్రశంస=పొగడ్త; హస్తకౌశలం=చేతి వ్రేళ్ళ నైపుణ్యము; విఘాతం= అడ్డంకి; ప్రతీక=గుర్తు; విస్మరించు=మరచిపోవు.

**3. నానార్థాలు :**

| | | |
|---|---|---|
| పరిశ్రమ | – | కష్టం, కర్మాగారం |
| జీవనం | – | జీవించడం, నీరు, ప్రాణం |
| వ్యవసాయం | – | ప్రయత్నం, కృషి, వృత్తి |
| శ్రమ | – | అలసట, ప్రయాసం, దుఃఖం, |

**4. ప్రకృతి - వికృతులు**

స్వతంత్రం – సొతంత్రం
జీవితం – జీతం
యంత్రం – జంత్రం
గౌరవం – గారవం
సహాయం – సాయం
ఆశ – ఆస

**5. వ్యతిరేక పదాలు**

అవసరం × అనవసరం
సమంజసం × అసమంజసం
స్వాతంత్ర్యం × పారతంత్ర్యం
ప్రశంస × నింద

**6. సమాసాలు**

కులవృత్తులు – కులము యొక్క వృత్తులు; (షష్ఠీ తత్పురుష సమాసం)
గొడ్డలిపెట్టు – గొడ్డలి యొక్క పెట్టు; (షష్ఠీ తత్పురుష సమాసం)
బుద్ధిబలం – బుద్ధియొక్క బలం; (షష్ఠీ తత్పురుష సమాసం)
కుటీరపరిశ్రమ – కుటీరమందలి పరిశ్రమ (సప్తమీ తత్పురుష సమాసం)
వస్త్రాలంకరణ – వస్త్రములతో అలంకరణ (తృతీయా తత్పురుష సమాసం)

**7. కింది ప్రశ్నలకు ఒకటి రెండు వాక్యాల్లో జవాబులు రాయండి :**

1. కుటీర పరిశ్రమ అంటే ఏమిటి ?
2. తీరిక వేళల్లో గ్రామీణులు ఏమి చేస్తుంటారు ?
3. స్వాతంత్ర్యసమరంలో మహాత్మాగాంధి దేన్ని బహిష్కరించాలన్నాడు ?
4. గాంధీజీ ఏ ఉద్యమాన్ని ప్రారంభించాడు ?
5. కుటీరపరిశ్రమల్ని ఎవరు ప్రోత్సహించాలి ?

**8. కింది ప్రశ్నలకు వివరంగా జవాబులు రాయండి :**

1. కుటీరపరిశ్రమల వల్ల దేశం ఎలా అభివృద్ధి చెందుతుంది ?
2. మనదేశం ప్రపంచదేశాల్లో గొప్పదేశంగా ఎలా ప్రసిద్ధి చెందింది ?
3. కుటీరపరిశ్రమల్లో తయారైన వస్తువులేవి ?
4. కుటీరపరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం. – ఎందుకు ?

© KTBS NOT TO BE REPUBLISHED

# ౩. బయలాట

R4R9G1

[ఈ పాఠ్యభాగం ఆచార్య జి. ఎస్. మోహన్ గారు రచించిన 'జానపద విజ్ఞాన అధ్యయనం' అనే గ్రంథం నుండి గ్రహింపబడింది. తెలుగు జానపద సాహిత్యంలో వీరు సుప్రసిద్ధులు. జానపద సాహిత్యంపై అసంఖ్యాకమైన పుస్తకాలు, వ్యాసాలు రచించారు. వీరి జానపదవిజ్ఞానానికి సంబంధించిన గ్రంథాలలో కొన్ని : అనంతపురం మండలం స్త్రీల పాటలు, జానపదుల నమ్మకాలు, జానపద విజ్ఞాన అధ్యయనం, జానపదుల తిట్లు, తెలుగు-కన్నడ సామెతలు ప్రసిద్ధమైనవి. తెలుగు, కన్నడ ఆంగ్ల భాషలలోవీరి గ్రంథాలు వెలువడ్డాయి. తెలుగు వక్తగా, అనువాదకుడిగా, విమర్శకుడిగా వీరికి విశిష్టస్థానం ఉంది. బెంగుళూరు విశ్వవిద్యాలయం, తెలుగుశాఖలో ఆచార్యులుగానూ, అధ్యక్షులుగానూ పనిచేసిన వీరు ప్రస్తుతం తమ వృత్తినుండి నివృత్తులైనారు.

భారత దేశ సంస్కృతి అంటే జానపదుల సంస్కృతి. ఈ సంస్కృతి చాలా ప్రాచీన మైంది. ఉన్నతమైంది. కళాత్మకమైంది. రానురాను మనలో నాగరికత పెరిగి జానపద కళలమీద మక్కువ సన్నగిల్లింది. దీనివల్ల ఎన్నో జానపద కళలు నేడు నామమాత్రంగా మిగిలిపోయాయి. కాని కొన్ని జానపదకళలు ఇప్పుడు ప్రచారంలో ఉన్నాయి. అటువంటి వాటిలో ముఖ్యమైంది బయలాట. ప్రస్తుత పాఠం జానపద దృశ్యకళారూపమైన బయలాటను గురించి వివరిస్తుంది.]

+++

బయల్లో ఆడే ఆట బయలాట. ఇది అచ్చమయిన నాటకం. బయలాటను ఆడటానికి ఒక నిర్దిష్టమయిన రంగమంటపం ఉన్నట్లు కనబడదు. దీనికి కారణం సాధారణంగా గ్రామీణులు తాము నాటకాన్ని వేయదలచుకొన్నప్పుడు అప్పటికప్పుడే రంగ మంటపాన్ని నిర్మించి, ఆట ముగిసిన వెంటనే దాన్ని తీసి వేస్తారు. నాలుగు స్తంభాల్ని నాటి, ఆస్తంభాల మధ్యకొంత ఎత్తులో పలకల్ని జోడించి మంటపాన్ని నిర్మిస్తారు. సాధారణంగా ఈ మంటపం 18 అడుగుల పొడవు, 9 అడుగుల వెడల్పు ఉంటుంది. మంటపంపై పలకలు వేయటంవల్ల పాత్రధారులు ఎగరటానికి వీలుగా ఉంటుంది. ప్రేక్షకులు మంటపానికి ముందు, కుడి ఎడమ ప్రక్కన కూర్చొని నాటకాన్ని వీక్షించటానికి వీలుగా మంటపాన్ని నిర్మిస్తారు.

సర్వసాధారణంగా బయలాట మంటపాన్ని ఏదైనా ఒక దేవాలయానికి సమీపంలోగాని, ఊరిమధ్యగల చావడి ప్రదేశానికి చేరువలోగాని నిర్మించడం జరుగుతుంది. దేవాలయానికి సమీపంలో ఉండటంవల్ల ఆయా పాత్రలు గుడినుంచి రంగమంటపానికి బయలుదేరి, తమ ప్రదర్శన భాగం ముగిసిన వెంటనే తిరిగి గుడిలోనికి ప్రవేశిస్తారు. సాధారణంగా దుష్టపాత్రలు లేదా పౌరాణికపు పాత్రలు గుడినుండి తప్పెట్లతో రంగమంటపానికి ప్రవేశిస్తారు. ఇలా పాత్రలు

©KTBS NOT TO BE REPUBLISHED

గుడినుంచి మంటపాన్ని ప్రవేశించి తిరిగి గుడిలోకి పోవటంలో ఆంతర్యం లేక పోలేదు. దేవాలయమే మొట్టమొదట రంగస్థలమైవుండి, రానురాను అది ప్రేక్షకవర్గానికి చిన్నదనిపించినపుడు బయటికి వచ్చి బయలాట అయ్యిందనటంలో సందేహంలేదు. నాడు దేవాలయాల్లోనే ప్రాథమిక విద్య, సంగీతం, నృత్యం, వాద్యాలు మొదలయిన కళలు నడుస్తుండేవని, పంచాయితీ తీర్పులు సైతం గుడులలోనే జరుగుచుండేవనీ, అచ్చటి పద్ధతులే బయలాటలో వచ్చి ఉంటాయి. నేడు బయలాట రంగస్థలాలు ఊరిమధ్యన, గుడికి అతి చేరువలో అప్పటికప్పుడే వేసి, తీసి వేస్తుండటమే ప్రబల సాక్ష్యం. సాధారణంగా ఊరిమధ్యన విశాలమైన ప్రదేశంలో బయలాటల్ని ప్రదర్శించటాన్ని గమనింపవచ్చు.

బయలాటలలో పౌరాణిక గాథలే అధికం. వీర, రౌద్ర, భయానక రసాలు వీటిలో చోటు చేసుకొనివుంటాయి. పాత్రల కనుగుణమైన వేష భూషణాలు బయలాటలలో శోభ గూర్చుతాయి.

బయలాటల పాత్రల్ని వేష భూషణాల కనుగుణంగా 1. రాజుల పాత్రలు 2. దేవతల పాత్రలు 3. రాక్షస పాత్రలు 4. హాస్య పాత్రలు అని విభజించవచ్చు. రాజుపాత్ర కిరీటాన్ని ధరించి తీరాలనే నియమం ఉంది. రాణి పాత్ర సైతం అర్థ చంద్రాకృతి (చంద్రవంక) కిరీటాన్ని ధరిస్తుంది. సాధారణంగా శిరస్సు ముందు భాగాన కాక వెనుక భాగాన ఈ కిరీటాన్ని అమర్చుతారు. చీర, చీరకు తగిన రంగుల రవికె, చెవులకు కమ్మలు, ముక్కు నత్తు, నడుముకు ఒడ్డాణం, మెడకు బంగారు లేక ముత్యపు హారాలు, కాళ్ళకు గజ్జెలు, ఉంగరాలు, చేతి కడియాలు ,గాజులు ధరిస్తారు. రాజులకు సేవకులు, వంధి మాగధులున్నట్లే రాణులకు దాసీజనులుంటారు. పురుష పాత్రలు భుజకీర్తులు, కిరీటం, గద, కేతనం, కంకణాలు, గజ్జెలు, కాశీదట్టి, చేలాంచలం, వక్షకవచం ఇత్యాది ఆభరణాలు ధరిస్తారు,. సాధారణంగా స్త్రీ పాత్రల్ని పురుషులే ధరించడం పరిపాటి. పాత్రలకు రంగులు వేయటం ఒక కళ. ఆయా పాత్రల భావాలకు, భాషలకు తగిన రంగులు వేయటం బయలాటల్లో ప్రత్యేకత.

పాత్రల సంభాషణలలో చాతుర్యం, పాటల్లో కంఠమాధుర్యం, గంతులు వేయటంలో దేహదారుఢ్యం మొదలయినవి ప్రేక్షకులను ఆకర్షించే అంశాలు. బయలాట సంగీతం, సాహిత్యం, సంభాషణ, నృత్యకళా సమ్మిళితం. బయలాటే వీధి నాటకం. ఇదే కాలక్రమంగా యక్షగాన ప్రక్రియగా రూపుదిద్దుకొన్నదనవచ్చు.

బయలాట సాధారణంగా రాత్రి పదిగంటల సమయంలో ఆరంభమై, మరుసటిరోజు తెల్లవారు జామున 5,6. గంటలకు సమాప్తమవుతుంది. బయలాట వినోదాత్మక ప్రక్రియ కాబట్టి, ప్రేక్షకులకు విసుగు పుట్టదు. ఆట ఆరంభానికి ముందు రంగస్థలానికి కొబ్బరి కాయ

© KTBS NOT TO BE REPUBLISHED

కొట్టి పూజ చేస్తారు. నిమ్మపండు కోసి, ఒక భాగాన్ని కప్పుమీదకీ, ఒక భాగాన్ని క్రిందికీ విసరి వేస్తారు. పోటీదారులు మంత్ర ప్రయోగాన్ని చేయవచ్చుననీ, 'రాహువు' కొడుతుందనీ ఇలాంటి శాంతిని చేస్తారు. మృదంగం, ముకువేణి, చిన్నమేళం, హార్మోనియం బయలాటల్లో ఉపయోగించే వాద్యవిశేషాలు. పాత్రలు గంతులు వేస్తూ అభినయించేటప్పుడు, ఆ గంతులకు తగినట్లు వాద్యాల్ని ప్రయోగిస్తారు. ముందుగా విఘ్నేశ్వర స్తోత్రంతో నాటకమారంభమవుతుంది. సూత్రధారుడు, సంగీత, వాద్యకారులు దీన్ని నిర్వహిస్తారు. విఘ్నేశ్వరస్తోత్రమైన పిమ్మట గురుస్తోత్రం చేస్తారు. తరువాత శారదా స్తోత్రం. బయలాట అంత్యంలో మంగళం పాడుతారు. బయలాట పాటల్లో రాగ తాళాల ప్రయోగం ఉంటుంది. సూత్రధారుడే భాగవతుడు. 'సారథి' పాత్ర బఫూన్ పాత్రలాంటిది. పాత్రలను హాస్యోక్తులతో పరిచయం చేస్తుంటాడు. ఏ బయలాటలోనైనా గోపాల కృష్ణుని పాత్ర తప్పనిసరి. ఆ పాత్ర పిమ్మటనే తక్కిన పాత్రలు రంగస్థలానికి వస్తాయి.

బయలాట జానపదుల జీవితంలో అత్యంత ప్రధానమైన ప్రదర్శన జానపద కళారూపం. సాధారణ నాటకాలకు ప్రేక్షకులు డబ్బిచ్చి నాటకాన్ని చూడటం పరిపాటి. కాని గ్రామసీమల్లో నాటకాలపై అభిరుచిగల నటులు, తమకుతామే చందాలు వేసుకొని, నాటకాల్ని కంఠస్థం చేసి ప్రదర్శనలిస్తారు. బయలాటను గీతరూపకమనవచ్చు. పాడుతూ గంతులు వేయడం, గంతులు వేస్తూ పాడటం దీంట్లోని విశేషం. బయలాట పద్య గద్యమయమై నాటకీయతతో ఉండటం చేతనే దీన్ని జానపదనాటకమంటున్నాం.

బయలాటకు మూలం 'బొమ్మలాట' అనే అభిప్రాయం ఉంది. బొమ్మను ఆడిస్తూ కథను నడిపించేవాడే దేవుడి స్థానంలో సూత్రధారుడైనాడు. బొమ్మలను ఆడించి వివిధ పాత్రల హావభావాల్ని ప్రదర్శించే సూత్రధారుడే బయలాటలో కథ నడిపించే భాగవతుడు. రాయలసీమలో బయలాటల ప్రదర్శనలధికం. అనంతపురం జిల్లాలో పెనుకొండ, హిందూపురం, కల్యాణ దుర్గం తాలూకాలలో ఇలాంటి ప్రదర్శనలు కనబడుతాయి. చాలావరకు బయలాటలు కన్నడ దేశంలోనే అధికం. కన్నడ దేశానికి చేరువగా ఉండడంచేత బయలాటలు ఆంధ్రదేశంలో ప్రవేశించి ఉండవచ్చు. కన్నడంలో ఈ నాటకాల్ని 'బయలాట' లనే అంటారు.

అనంతపురం జిల్లాలో ప్రసిద్ధమైన బయలాటల్లో కనకతార, లవకుశ, వాలి సుగ్రీవుల కథ, వీరాభిమన్యు, ద్రౌపదీ వస్త్రాపహరణం మొదలయినవి పేర్కొనదగినవి. కన్నడంలో ప్రదర్శింపబడే బయలాటల్లో గయోపాఖ్యానం, కృష్ణార్జునయుద్ధం, చిత్రకేతు మహారాజు కథ, మయూరధ్వజ, కరేబంటుని కథ మొదలైనవి చెప్పుకోదగ్గవి.

NOT TO BE REPUBLISHED ©KTBS



## 1. కొత్తపదాలు :

కంఠమాధుర్యం; చావడి; దుష్టపాత్రలు; నాటకీయత; పద్యగద్యమయం; ప్రదర్శనభాగం; ప్రేక్షకులు; పౌరాణికపు పాత్రలు; బఫూన్ పాత్ర; భాగవతుడు; భుజకీర్తులు; బొమ్మలాట; ముకువేణి; ముత్యపుహారాలు; మృదంగం; యక్షగానం; రంగమంటపం; వక్షకవచం; వీక్షించడం; వేషభూషణాలు; సారథి; సూత్రధారుడు; హావభావాలు.

## 2. అర్థాలు :

ఆంతర్యం=అభిప్రాయం, తలపు; ప్రబలమైన=మిక్కిలి, బలముగలది; పరిపాటి=అనుక్రమము, అలవాటు; మాధుర్యం=తీపి; అభిరుచి=ఆసక్తి, అత్యాసక్తి, మిక్కిలి ఇష్టం; ప్రసిద్ధం=ఖ్యాతి, ప్రసిద్ధికెక్కినది; సాక్ష్యం=కని, విని తెలిసిచెప్పినమాట; చాతుర్యం=నేర్పు; అంశాలు=వంతు, పాలు, భాగం; కేతనం=గుర్తు, పతాకం=జెండా; నిర్వహించు=నడిపించు; వింగడించు=వేరుపరచు, విభజించు; పరిణమించు=మార్పుచెందు

## 3. నానార్థాలు :

రాజు – ప్రభువు, చంద్రుడు

పాత్ర – పాత్రము, నాటకంలోని పాత్ర, యోగ్యత

**4. పర్యాయ పదాలు :**

| | | |
|---|---|---|
| జానపదులు | = | గ్రామీణులు, పల్లీయులు |
| నాట్యం | = | నృత్యం, నర్తనం |
| వేషం | = | పాత్ర, ఆకారం |
| రాజు | = | ప్రభువు, నరపతి, అధిపుడు, చంద్రుడు |
| అంశాలు | = | పాలు, భాగం, వంతు |

**5. వ్యతిరేక పదాలు :**

| | | |
|---|---|---|
| సాధారణం | × | అసాధారణం |
| ప్రధానం | × | అప్రధానం |
| సంభవం | × | అసంభవం |
| అపాయం | × | ఉపాయం |
| అధికం | × | అల్పం |

**6. ప్రకృతి - వికృతులు :**

| | | |
|---|---|---|
| దేవాలయం | – | దేవళం |
| వేషం | – | వేసం |
| రాక్షసుడు | – | రక్కసుడు |
| శీర్షం | – | శిరం |

**7. సంధులు :**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. విష్ణు | + | ఈశ్వర | = | విష్ణ్వేశ్వర | (గుణసంధి) |
| 2. హాస్య | + | ఉక్తులు | = | హాస్యోక్తులు | (గుణసంధి) |
| 3. వినోద | + | ఆత్మకం | = | వినోదాత్మకం | (సవర్ణదీర్ఘసంధి) |

@KTBS NOT TO BE REPUBLISHED

**8. సమాసాలు :**

1. దుష్ట పాత్రలు – దుష్టమైన పాత్రలు; విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. రాగ తాళాలు – రాగం, తాళం; ద్వంద్వ సమాసం
3. వేష భూషణాలు – వేషము, భూషణము; ద్వంద్వ సమాసం
4. నాలుగు స్తంభాలు – నాలుగు సంఖ్యగల స్తంభాలు; ద్విగుసమాసం
5. వాద్య విశేషాలు – వాద్యంయొక్క విశేషాలు; షష్ఠీ తత్పురుష సమాసం
6. వీర, రౌద్ర, భయానకరసాలు – వీరము, రౌద్రము, భయానకం రసాలు; బహుపద ద్వంద్వ సమాసం

**9. కింది ప్రశ్నలకు ఒకటి, రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి :**

1. బయలాట మంటపాన్ని ఎక్కడ నిర్మిస్తారు ?
2. బయలాటలో ముఖ్యమైన కథలు ఏవి ?
3. బయలాటలోని ప్రత్యేకత ఏమిటి ?
4. బయలాటలలో ఏయే కళలుంటాయి ?
5. బయలాట ఎప్పుడు ఆరంభమై ఎప్పుడు ముగుస్తుంది ?
6. బయలాటకుగల మరో పేరు తెల్పండి ?
7. సూత్రధారుడు ఎవరు ? అతన్ని ఏమని పిలుస్తారు ?
8. జానపద నాటకమని దేన్ని అంటారు ?
9. ఏ ప్రదేశంలో బయలాటలు అధికంగా ఉన్నాయి ?
10. బయలాటలకు మూలమేది ?
11. బయలాట దేనికంటే ప్రాచీనమైంది ?

**10. కింది ప్రశ్నలకు మూడు, నాలుగు వాక్యాల్లో సమాధానాలు రాయండి :**

1. బయలాట రంగమంటపం గూర్చి రాయండి ?
2. బయలాటలో పాత్రల్ని ఎన్ని విధాలుగా వింగడింపవచ్చును ?
3. బయలాటల్లో ఉపయోగించే వాద్యవిశేషాలేవి ?

NOT TO BE REPUBLISHED @KTBS

4. ప్రేక్షకుల్ని ఆకర్షించే అంశాలేవి ?

5. బయలాటల్లో ముఖ్యంగా ప్రదర్శింపబడే కథలేమిటి ?

6. స్త్రీ పాత్రలు ధరించే ఆభరణాల్ని తెలపండి ?

7. పురుష పాత్రలు ధరించే ఆభరణాల్ని తెలపండి ?

**11. కింది ప్రశ్నలకు వివరంగా సమాధానాలు రాయండి :**

1. బయలాట రంగమంటపాన్ని వివరించండి ?

2. బయలాటలను గూర్చి క్లుప్తంగా రాయండి ?

© KTBS NOT TO BE REPUBLISHED

## Swami Vivekananda Quotes

1. Don't look back- forward, infinite energy, infinite enthusiasm, infinite daring, and infinite patience- then alone can great deeds be accomplished.

2. Tell the truth boldly, whether it hurts or not, Never Pander to weakness, If truth is too much for intelligent people and sweeps them away, let them go; the sooner the better.

3. This life is hard fact; work your way through it boldly, though it may be adamantine; no matter, the soul is stronger.

# 4. బళ్ళారి రాఘవ

B8Z7K6

శ్రీ తుర్లపాటి కుటుంబరావు –

[ఈ పాఠ్యభాగం శ్రీ తుర్లపాటి కుటుంబరావు రచించిన 'మహానాయకులు' అనే గ్రంథంలోనిది. ఆధునిక వ్యాసరచయితలలో శ్రీ తుర్లపాటి కుటుంబరావుగారు ప్రసిద్ధులు. ఆలోచనలను రేకెత్తించగల విషయాంశాలను రాయడం వీరి ప్రత్యేకత. తుర్లపాటివారు 'వ్యాస విద్యావిశారద' బిరుదుగలవారు. 'జాతినిర్మాతలు' వీరి మొదటిరచన. దానికి అనుబంధంగా రెండవభాగం 'మహానాయకులు' కృతిని రూపొందించారు.

బళ్ళారి రాఘవ నాటకకళకు తన జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి. ఆధ్యాత్మిక వేత్త. కులవ్యవస్థలో విశ్వాసం లేని వ్యక్తి. మానవులందరూ ఒకటేనని నమ్మి జీవించిన నిరాడంబరుడు. ఆ మహనీయుని నటనా జీవితాన్ని, వైదుష్యాన్ని పరిచయం చేయడం ఈ పాఠం ప్రధానోద్దేశం.]

+++



ఒకప్పుడు, అంటే ఇప్పటికి 50 సంవత్సరాలక్రితం ఆంధ్రనాటకరంగం ఇప్పటివలె ఉండేదికాదు. అప్పట్లో భావపు బాదరబందీలేకుండ, చలికాలంలో చన్నీటితో స్నానం చేస్తున్న గొంతుతో గుక్క తిప్పుకోకుండా, రాగాలాపన చేస్తేచాలు, నటనతో నిమిత్తం లేదు.

ఒక పాత్ర అంటే విగ్గులు కట్టుకొని, రంగుపూసుకొని, కన్నులు చెదిరే తళుక్కుమనే డ్రస్సులు వేసుకోవడమే. అంతవరకు ఏ పాత్ర స్వరూపం ఎలాంటిదో తెలిసినవారు చాలా తక్కువ.

ఈ పరిస్థితిని మార్చి, ఆంధ్రనాటకకళకు ఆధునిక రూపాన్ని ప్రసాదించిన ఘనత చాలావరకు బళ్ళారి రాఘవది. ఆయన ఆధునిక నాటక కళకు పితామహుడని చెప్పాలి.ఆయన నాటకంలో సంగీతానికంటే నటనకు, పాటలు, పద్యాలు కంటేగద్యానికి, డైలాగ్సుకు, ఆవేశంతో అరవడంకంటే, సన్నివేశానుగుణంగా, పాత్రానుగుణంగా సంభాషణలను భావయుక్తంగా చెప్పడానికి, పాత్రలంటే రంగురంగువేషాలు కాక, వాటి స్వరూప స్వభావాలను అర్థం చేసుకొని మలచడానికి ప్రాధాన్య మిచ్చినవాడు శ్రీ బళ్ళారి రాఘవ. నేడు ఆంధ్రనాటకరంగం ఈపాటిగానైనావున్నదంటె అది ఆయన చలవేనని చెప్పాలి.

@KTBS NOT TO BE REPUBLISHED

1927కు పూర్వం తెలుగు నాటకాలలో స్త్రీ పాత్రలను పురుషులే ధరించేవారు. అప్పటికే శ్రీయుతులు స్థానం నరసింహారావు, ఉప్పలూరి సంజీవరావు, తోట నిరంజన రావు ప్రభృతులు స్త్రీ పాత్ర ధారణలో సిద్ధహస్తులని ఖ్యాతి సంపాదించారు. అయితే స్త్రీ పాత్రలను స్త్రీలేధరించాలన్న ఉద్యమాన్ని ప్రారంభించి, ఆ ఉద్యమ సాఫల్యాన్ని సాధించినవాడు శ్రీ బళ్ళారి రాఘవ.

శ్రీ రాఘవ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన గొప్ప క్రిమినల్, సివిల్ లాయరు, రచయిత, మంచివక్త, మహానటుడు, తాత్వికుడు.

నటునికి కావలసిన హంగులన్నీ ఆయనకు ఉన్నాయి. ఆజానుబాహువులు, ఆకర్ణాంత విశాలనేత్రయుగ్మం, కండ, కళ, కాంతులతో, శోభిల్లినవాడు. నుడిలో, నడకలో, నడవడిలో కళ ఉట్టిపడేది. భావానుగుణంగా చెప్పినట్టు పలికే కంఠధ్వని కలవాడు. అన్నింటిని మించి నటునికి కావలసిన సమయస్ఫూర్తి కలవాడు.

పైగా రాఘవ సంస్కృతం, తెలుగు, కన్నడం, ఉర్దూ, హిందీ, తమిళం, ఇంగ్లీషు భాషలు బాగా తెలిసినవాడు. ఈ భాషలన్నింటిలోనూ నాటకాలాడి యావద్భారతమేగాక, విదేశాలలో సయితం పర్యటించి, అక్కడ నాటకకళావిమర్శకుల ప్రశంసలు పొందడంవల్ల ఆయనపేరు నాటక కళాచరిత్రలో సువర్ణాక్షర లిఖితమైనది.

శ్రీ రాఘవ నాటకకళా వైవిధ్యం ప్రశంసనీయమైనది. ఈ రోజులలో నటులు తాము పెద్ద పాత్రలనేనిర్వహిస్తామని, చిన్నపాత్రలు తీసుకోమని పట్టుబడతారు. కానీ శ్రీరాఘవ అలాకాదు. రాజుమొదలు సేవకునివేషం వరకు అన్నిపాత్రలు ధరించేవాడు. 'ప్రహ్లాద' లో హిరణ్యకశిపుడు, 'పాదుకలో' దశరథుడు, 'కీచకవధ'లో కీచకుడు, 'రామదాసు'లో రామదాసు, కబీరు, 'చంద్రహాస'లో దుష్టబుద్ధి, 'మండోదరి'లో రావణుడు ఈ విధంగా ఆయన అనేక పాత్రలలో రాణించాడు. పౌరాణిక, చారిత్రక నాటకాలలోనేగాక 'తప్పెవరిది'? 'సరిపడని సంగతులు' మొదలయిన సాంఘిక నాటకాలలో కూడా నటించి యావదాంధ్ర దేశాన్ని ఉర్రూతలూగించారు. శ్రీ రాఘవ ఒక్క తెలుగుదేశంలోనేగాక, అటు కన్నడ, తమిళు, హిందీ ప్రాంతాలలో సయితం ఆయాభాషల నాటకాలలో నటించి వారి మెప్పుపొందారు.

బెంగుళూరులో 'రామదాసు' హిందీ నాటకంలో శ్రీరాఘవ కబీరు పాత్రను ధరించినపుడు చూసిన గాంధీజీ ఆయన నటనాపాటవానికి విచలితుడైనాడు. కబీరు పాత్రలో రాఘవ ప్రదర్శించిన భక్తిపారవశ్యం మహాముగ్ధుల్నిచేసింది. కలకత్తాలోని రంగమహల్‌లో శ్రీరాఘవ తననాటకాలు ప్రదర్శించినపుడు విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ ఆయన నటనావైదుష్యాన్ని శ్లాఘించాడు.

షేక్స్పియర్ నాటకాల ప్రదర్శనలో కూడా శ్రీరాఘవ దిట్ట. ఆయన ఇంగ్లీషు ఉచ్చారణ పాశ్చాత్యులకు సయితము విభ్రాంతి కలిగించింది. ఒథెల్లో, షైలాక్, హ్యామ్లేట్ మొదలయిన పాత్రల ధారణలో ఆయన ప్రవీణుడు.

©KTBS NOT TO BE REPUBLISHED

ఈ ఆంధ్ర మహానటుడు అనంతపురం జిల్లా, తాడిపత్రి గ్రామంలో 1880 ఆగష్టు 2న జన్మించాడు. ఆంధ్రనాటకపితామహుడని పేరుగాంచిన శ్రీధర్మవరం కృష్ణమాచార్యులు శ్రీ రాఘవకు మేనమామ. శ్రీరాఘవ అసలు పేరు తాడిపత్రి రాఘవాచార్యులు. 'ఆచార్య' పదానికి తాననర్హుడని ఈ వినయ సంపన్నుడు, తన పేరు రాఘవ అని మాత్రమే పెట్టుకున్నాడు. బళ్ళారిలో పెరిగి పెద్దవాడై, తన కార్యకలాపాలకు బళ్ళారిని కేంద్రంగా పెట్టుకొనడం వల్ల 'బళ్ళారి రాఘవ ' అయినాడు.

శ్రీ రాఘవ తండ్రిపేరు నరసింహాచార్యులు. ఆయన బళ్ళారి హైస్కూల్‌లో తెలుగు పండితుడు. ఈతని ముగ్గురు కుమారులలో రాఘవ జ్యేష్ఠుడు. మద్రాసు క్రిష్టియన్ కాలేజిలో పట్టభద్రుడైన తరువాత 'లా' డిగ్రీ తీసుకొని 1906 లో బళ్ళారిలో మేనమామ శ్రీధర్మవరం కృష్ణమాచార్యులతో కలిసి న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించారు. కాలేజీ రోజుల్లోనే ఆయన నటజీవితం ప్రారంభమైంది. బళ్ళారిలో 'సుమనోరమ' అనేనాటకసంస్థలో ఆయన నాటకాలు వేసేవారు. 'విజయనగర సామ్రాజ్య పతనం'లో పఠాన్ పాత్రలో ఆయనకు ప్రఖ్యాతి వచ్చింది. బెంగళూరులోని అమెచ్యూర్ డ్రమటిక్ అసోసియేషన్‌లో ఆయన పాతిక సంవత్సరాలపాటు రకరకాల పాత్రలు ధరించి తన నటనతో ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.

శ్రీ రాఘవ తొమ్మిది సంవత్సరాలు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. ఆయన తన అసమాన వాగ్ధాటితో నటనాపూర్వకమైన చాతుర్యంతో, న్యాయమూర్తులను, కక్షిదార్లను, ప్రేక్షకులను ఒప్పించి, మెప్పించి ప్రశంసలు పొందారు. ఈ వ్యాసారంభములో చెప్పినట్లు, శ్రీరాఘవ తెలుగులో ఎంత ఉత్తమనటుడో, కన్నడంలో కూడా అంతటి ఘటికుడే. కన్నడంలో ఆయన నటించిన 'మండోదరి' నాటకాన్ని చూడ్డానికి జనం విరగబడేవారు. నాటకానికి వారం రోజుల ముందే టికెట్లు అయిపోయేవట.

ఆయన నాటకాలు ప్రదర్శించిన పద్ధతులు అపూర్వమైనవి. ఆయన నాటకాలు ప్రదర్శించాలంటే నిర్వాహకులు రెండు షరతులను అంగీకరించాలి. హాలులో సోడాలమ్మరాదు. 'వన్సుమోర్ ' అనే కేకలు పనికిరావు. వీటిని అంగీకరిస్తేనే ఆయన నాటకాలకు వెళ్ళేవాడు. ఇక ఆయనతో కలిసి నటించడమంటే కష్టమే. పోర్షన్ క్షుణ్ణంగా రావాలి. నాటకంలో మహారాజు దగ్గర్నుంచి, సేవకుని పాత్రవరకు అన్నీ సమానమే. పాత్రలకు అందరూ సిద్ధంగావుండాలి. తోటినటులు ఏపొరబాటు చేసినా ప్రక్కనున్న నటులు దానిని సమయస్ఫూర్తితో సర్దుకుపోవాలి. రంగస్థలంపై శ్రీ రాఘవ సమయస్ఫూర్తి అద్భుతమైనది. ఒకసారి 'చంద్రగుప్త'లో శ్రీరాఘవ చాణుక్యునిగా నటిస్తున్నారు. ఒక కుక్క స్టేజికి అడ్డంగా పరుగెత్తింది. జనమంతా గొల్లుమన్నారు. కాని శ్రీరాఘవ కంగారు పడకుండా, 'శునకమా ! వచ్చితివా ! రమ్ము ! ఈ శ్మశానవాటిక నాదేకాదు నీదికూడా' అంటూ సందర్భోచితంగా అనేసరికి ఆ కుక్క కథాగమనంలో నిజంగా రావాలనే వచ్చిందని ప్రేక్షకులు భావించి, తామంతకుముందు అవహేళన చేసినందుకు నొచ్చుకున్నారట.

NOT TO BE REPUBLISHED ©KTBS

ఒకసారి 'సుభద్రాపరిణయం' లో శ్రీరాఘవ కృష్ణుడుగా నటిస్తున్నారు. అర్జున పాత్రధారి పోర్షన్ మరచిపోయాడు. ఆయన "కృష్ణా ! కృష్ణా !" అంటూ నీళ్ళునములుతున్నాడు. ఆయన అవస్థను కృష్ణ పాత్రధారియైన రాఘవ వెంటనే గ్రహించి, "అర్జునా ! అంతయు తెలిసినది. ఇక నీవు పొమ్ము" అంటూ లోపలివరకు సాగనంపివచ్చాడు.

మరొకసారి 'హరిశ్చంద్ర'లో ఆయన హరిశ్చంద్రుడు. చంద్రమతి పాత్రధారికి పోర్షను రాలేదు. 'నాథా ! దారాపుత్రులపై వ్యామోహమువిడువుము' అంటూ ఆమె వాక్యాన్ని పదేపదే వల్లించసాగింది. ఆమె బాధను రాఘవ గ్రహించి, రెండు సీన్లకు ముందుగానే చంద్రమతిని కాల కౌశికునికి అమ్మివేసి, నెమ్మదిగా పీడవదిలింది వెళ్ళమ్మా ! అంటూ ఆమెను తెరలోకి పంపి వేశాడు.

శ్రీ రాఘవ సంఘ సంస్కర్త. శ్రీ రాఘవ కులబేధాలను పాటించేవారుకారు. కులవ్యవస్థలో తనకు నమ్మకం లేదని, మానవులందరూ ఒక్కటే అని ఆయన అన్నారు.

శ్రీ రాఘవ నిరాడంబరుడు. ఆయన చాలా సాధారణమైన దుస్తులు ధరించేవారు. ఆయన ఎలాంటి దుస్తులు ధరించినా కళామూర్తివలె కనిపించేవారు.

ఈవిధంగా తన జీవితాన్ని నాటకకళకు అంకితంచేసిన మహనీయుడు 1946 లో కొద్దికాలం జబ్బుపడి ఏప్రిల్ 17వ తేదిన రాత్రి 10 గంటలకు 'శివశివా' అని జపిస్తూ పరమ పదించారు.

ఆయన స్మారక చిహ్నంగా బళ్ళారి పౌరులు 'రాఘవ కళామందిర్'ను స్థాపించారు. దీనికి 1964 ఫిబ్రవరి 16 వ తేదీన డా. బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈనాడు కర్ణాటకాంధ్ర సారస్వత, సాంఘికసభలకు, నాటకాలకు ఆ కళామందిర్ ఆలవాలమై అలరారు చున్నది.

రాఘవ ఈనాడు లేకపోవచ్చుకాని, ఆంధ్రకర్ణాటక దేశాలలో అసంఖ్యాక నాటక కళాభిమానులకు ఆయన ఆరాధ్యదైవం.

### 1. **కొత్తపదాలు** :

ఆరాధ్య దైవం; ఆలవాలం; ఉచ్చారణ; ఉద్యమం; ఉగ్రూతలూగించుట; కళాభిమానులు; కళామూర్తి; కంఠధ్వని; కళావైవిధ్యం; కక్షిదార్లు; క్రిమినల్; ఖ్యాతి; ఘటికుడు; డ్రస్సులు; డైలాగు; తాత్త్వికుడు; నిర్వాహకులు; ప్రజ్ఞాశాలి; పరమపదించుట; పితామహుడు; పాత్రానుగుణం; పాత్రధారణ; పారవశ్యం; పాశ్చాత్యులు; పోర్షన్; మలచడం; రాగాలాపన; వస్సుమోర్; వాగ్ధాటి; విగ్గులుకట్టుకొని; విశాలనేత్రయుగ్మం; శ్లాఘించడం; శ్రీయుతులు; సమయస్ఫూర్తి; సిద్ధహస్తులు; సువర్ణాక్షరం; హంగులు.

© KTBS NOT TO BE REPUBLISHED

**౨. అర్థాలు** :

యుక్తంగా=తగినట్లుగా; ప్రేక్షకులు=చూసేవారు; సమయస్ఫూర్తి=సమయానికి తగినట్లు; ప్రజ్ఞాశాలి=తెలివిగలవాడు; నుడి=మాట; పరమపదించు=మరణించు; పితామహుడు=తాత (తండ్రి తండ్రి); వైదుష్యం=పాండిత్యం.

**౩. వ్యతిరేకపదాలు** :

| | | |
|---|---|---|
| సాఫల్యం | × | వైఫల్యం |
| పగలు | × | రాత్రి |
| కీర్తి | × | అపకీర్తి |
| ఆడంబరం | × | నిరాడంబరం |

**౪. సంధులు** :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ప్రారంభ | + | ఉత్సవం | = | ప్రారంభోత్సవం; | | గుణసంధి |
| సన్నివేశ | + | అనుగుణం | = | సన్నివేశానుగుణం; | | సవర్ణదీర్ఘసంధి |
| సువర్ణ | + | అక్షరం | = | సువర్ణాక్షరం; | | సవర్ణదీర్ఘసంధి |

**౫. విగ్రహ వాక్యాలు రాసి సమాసాల పేర్లు తెల్పండి** :

స్వరూపస్వభావాలు = స్వరూపం, స్వభావం; ద్వంద్వ సమాసం

నేత్రయుగ్మం = రెండుకళ్ళు; ద్విగు సమాసం

మహానటుడు = గొప్పనటుడు; విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం.

**౬. కింది ప్రశ్నలకు ఒకటి, రెండు వాక్యాలలో జవాబులు రాయండి** :

1. ఆధునిక నాటక కళకు పితామహుడెవరు ?
2. పూర్వం తెలుగు నాటకాలలో స్త్రీ పాత్రలను ఎవరు ధరించేవారు ?
3. శ్రీరాఘవకు తెలిసిన భాష లేవి ?
4. రాఘవ ఎప్పుడు ఎక్కడ జన్మించారు ?
5. ఆంధ్ర నాటక పితామహుడెవరు ?

@KTBS NOT TO BE REPUBLISHED

6. రాఘవ అసలు పేరేమి ?

7. రాఘవ మేన మామ ఎవరు ?

8. రాఘవ తండ్రిపేరేమి ?

9. రాఘవ నటజీవితం ఎప్పుడు ప్రారంభమైంది ?

10. రాఘవ ఎప్పుడు పరమపదించారు ?

**7. కింది ప్రశ్నలకు రెండు, మూడు వాక్యాలలో జవాబులివ్వండి :**

1. ఒకప్పుడు ఆంధ్ర నాటకరంగం ఎలాఉండేది ?
2. స్త్రీ పాత్ర పోషణలో సిద్ధహస్తులెవరు ?
3. శ్రీరాఘవ నాటకరంగాన్ని ఎలామార్చారు ?
4. రాఘవ 'బళ్ళారి' రాఘవగా ఎలా అయ్యారు ?
5. గాంధీజీ ముగ్ధులవడానికి గల కారణమేమి ?

**8. కింది ప్రశ్నలకు వివరంగా జవాబులు రాయండి :**

1. నటునికి కావలసిన హంగులు రాఘవగారిలో ఎలా ఉండేవి ?
2. రాఘవగారి నటనావైదుష్యాన్ని తెలపండి ?

@KTBS NOT TO BE REPUBLISHED

# ౫. లేఖ

K5N6Y5

[ఇది ఒక లేఖ. లేఖ అంటే రచించబడేది అని అర్థం. ఆధునిక సాహిత్యంలో లేఖకు ఎంతో ప్రాముఖ్యముంది. లేఖలలో కేవలం వ్యక్తిగత విషయాలను చెప్పడం కోసమే కాకుండా, సామాజికాంశాలను కూడా వెల్లడించడానికి వీలవుతుంది.

ప్రస్తుత లేఖలో రామాపురం ప్రజలు సాగిస్తున్న సమర్థ జీవనం కనిపిస్తుంది.

ఆధునిక సాహిత్యంలో లేఖకున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ పాఠం ద్వారా లేఖ స్వరూప స్వభావాల్ని చెప్పడం ఉద్దేశం.

ఈ పాఠం రచయిత డా. పి.ఆర్. హరినాథ్‌గారు. ప్రస్తుతం మైసూరులోని రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో తెలుగు ఉపన్యాసకులుగా ఉన్నారు.]

@KTBS NOT TO BE REPUBLISHED

రామాపురం గ్రామాధ్యక్షులకు,

నమస్కారం

నేను మా పాఠశాల పని నిమిత్తం మీ గ్రామంలో పదిరోజులున్నాను. ఆ సమయంలో నేను మీరు చేస్తున్న కృషిని గమనించే అవకాశం కలిగింది.

ముఖ్యంగా, నీటివనరులను సంరక్షించుకోవడంలో మీరు చేపట్టిన పద్ధతులు నన్ను ఆకర్షించాయి. కొళాయిల్లో వచ్చేనీటిని ఎక్కడా ఎవరూ దుబారా చేయడంలేదు. నీళ్లు పట్టుకున్న వెంటనే కొళాయి బంద్ చేస్తున్నారు. ఒక్క చోటే కాదు, గ్రామమంతటా ఆ జాగ్రత్త కనిపించింది. దీనివల్ల నీరు వృథాగా పోదు.

పంటపొలాలలో చాలాచోట్ల 'బిందు వ్యవసాయం' (డ్రిప్‌ఇరిగేషన్) చేపట్టారు. నీటి వాడకంలో జాగ్రత్త చూపి, ఉన్న నీటినే సమర్థవంతంగా వాడుకుంటున్నారు.

నేనొక గ్రామస్థుడితో మాట్లాడాను. అతడు చెప్పిన సమాచారం ప్రకారం, ప్రతి సంవత్సరం వానాకాలానికి ముందు నెలల్లో చెరువుల పూడికలు తీస్తున్నారు. చెరువుల గండ్లు సరిచేసుకుంటున్నారు. దీనితో వాననీరు సక్రమంగా నిలబడుతూంది. గ్రామానికి ఉపయోగ పడుతూంది. గండి తెగిపోయే పరిస్థితి రాకుండా ఉంటుంది.

ఇంకొక ఆసక్తికరమైన అంశాన్ని మీ గ్రామంలో గమనించాను. ఎక్కడైనా కొళాయి పైపులో సమస్య ఏర్పడి నీళ్లు వృథాగా పోతూంటే గ్రామస్థులు ఒకరికోసం ఎదురుచూడకుండా తామే ముందుకువచ్చి వెంటనే సరిచేసుకుంటున్నారు. దీనివల్ల రోజులకొద్దీ నీరు వృథాకావడమన్న ప్రమాదం తప్పింది.

ప్రతి ఇంటిముందూ వానాకాలపు నీటిని సంరక్షించే ఇంకుగుండిగలు త్రవ్వారు. ఇది భూగర్భ జలస్థాయిని పెంచి, నీటి సమస్యను చాలావరకు నివారిస్తుంది.

నేను పనినిమిత్తం ఊళ్లు తిరుగుతూ ఉంటాను. మీ గ్రామం చూశాక, నాకు చాలా సంతోషమైంది. మీరు చేస్తున్న కృషికి అభినందనలు తెలుపుతున్నాను. మీలాగే అందరూ ఇలాంటి జాగ్రత్తలను చేపట్టగలిగితే నీటివనరులను సంరక్షించుకోవడం సులభసాధ్యమవుతుంది. భావితరాలకు నీటిసమస్య తలెత్తకుండా జాగ్రత్త వహించడం మనందరి కనీస బాధ్యత.

నమస్కారాలతో

తేది : 20.10.2010,
స్థలం : బెంగళూరు.

ఇట్లు,
హనుమంతరావు,
టీచరు,
6/71 టీచర్స్ కాలనీ,
బెంగళూరు 55.

© KTBS NOT TO BE REPUBLISHED



**1. అర్థాలు** :

నిమిత్తం=కోసం; సంరక్షించుకోవడం=కాపాడుకోవడం; దుబారా=వ్యర్థం చేయడం, భూగర్భ జలమట్టం=భూమిలోపలి పొరల్లోని జలమట్టం;

**2. పర్యాయపదాలు** :

1. కృషి – వ్యవసాయం, ప్రయత్నంతోచేసేపని
2. దుబారా – వ్యర్థం; రెట్టింపుఖర్చు

**3. సంధి** :

1. ఇంక + ఒక = ఇంకొక

**4. సమాసాలు** :

1. నీటి వాడకం – నీటియొక్కవాడకం; షష్ఠీతత్పురుష సమాసం
2. వాననీరు – వానయొక్క నీరు; షష్ఠీతత్పురుష సమాసం

**5. ఐదు పంక్తులలో జవాబు రాయండి** :

1. కొళాయి నీటి గురించి గ్రామస్థులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు ?
2. చెరువులగురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

**6. పది పంక్తులలో జవాబు రాయండి** :

1. ఇంకుగుండిగల ప్రయోజనమేమి ?
2. నీటి సంరక్షణను మీరెలా చేపడుతారు ?

@KTBS NOT TO BE REPUBLISHED

@KTBS
NOT TO BE REPUBLISHED